నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం 01, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# ఖమ్మం యువతి ప్రతిభ..

**ఒకేసారి 4 ప్రభుత్వ ఉద్యోగాలు... అభినందించిన పోలీస్ కమిషనర్**


2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో..** పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను చేదక్కించుకోవచ్చని విద్యార్థిని కోలపుడి శృతి నిరూపించారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం
# అభివృద్ధికి శాపం

- ఏళ్లు గడిచిన ఉపయోగంలోకిరాని స్త్రీశక్తి భవనం
- అద్దె భవనంలో కొనసాగుతున్న సర్కారు కార్యాలయాలు
- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు


2 లో..

**మధిర సూర్య (మేజర్ న్యూస్)** అధికారుల నిర్లక్ష్యం అభివృద్ధికి శాపంగా మారుతోంది. మండల కేంద్రమైన మధిర లో 13 సంవత్సరాల క్రితం ప్రాంభించిన స్త్రీ శక్తి భవన నిర్మాణం పూర్తి చేసుకున్న అధికారుల నిర్లక్ష్యంతో ఉపయోగానికి నోచుకోలేదు.రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ, ఎన్ఆర్జీఎస్ (ఈజీఎస్) సిబ్బంది  కోసం 35 లక్షల రూపాయలు కేటాయించి కార్యాలయం నిర్మాణం 2011లో చేపట్టారు. కాని నిర్మాణం  పూర్తి అయి నప్పటికీ ఈ భవనం నిరుపయోగంగా ఉంది. భవనం పూర్తి అయ్యి రంగులు వేసినప్పటికీ ఆ తర్వాత నుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇప్పటికీ  అద్దె భవనాలలో విధులు నిర్వర్తిస్తున్నారు.

# 4న సత్తుపల్లిలో గ్రీవెన్స్ డే



2 లో..

## ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజిబుల్ పోలిసింగ్ అమలుచేయాలి..

పోలీస్ కమిషనర్ సునీల్‌దత్.


2 లో..

# ప్రశాంతంగా
## ఇంటర్ సెకండ్‌ఇయర్ ఫస్ట్‌డే ఎగ్జామ్


2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో** ఇంటర్ సెకండ్ ఇయర్ ఎగ్జామ్ ఫస్ట్ డే ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈఓ కె.రవిబాబు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా70 సెంటర్లలో ఎగ్జామ్ ను సిసి కెమెరాల పర్యవేక్షణలో పగడ్బంధీగా పరీక్ష జరిగినట్లు డీఐఈఓ తెలిపారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి

**ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్**

**ఖమ్మం సూర్య బ్యూరో..** మైనర్ డ్రైవింగ్‌లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల కాలంలో రోడ్డుప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.


2 లో..

# అధికారుల నిర్లక్ష్యం అభివృద్ధికి శాపం

భవనం పూర్తి అయి 13 సంవత్సరాలు దాటినా ఇంత వరకు పట్టించుకునే నాథుడే లేడు. స్త్రీశక్తి భవనాన్ని ఉపయోగంలోకి తెచ్చేది ఎప్పుడు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలోసంబంధిత అధికారులు ఈ భవనాన్ని పరిశీలించి రెండు నెలల్లో పూర్తి ఉపయోగంలోకి తెస్తామని హామీ ఇచ్చి 13 ఏండ్లు పూర్తయింది. అదనపు నిధులు ఖర్చు పెట్టి నిర్మాణం చేపట్టినప్పటికీ దానిని వినియోగించుకోకపోవడం ప్రజాధనం దుర్యోగం అయినట్లే. చాలీచాలని అద్దె భవనాల్లో వెలుగు కార్యాలయం కొనసాగు తోంది. ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయానికి ఒక్క గది కేటాయించడంతో అక్కడ విధి నిర్వహణలో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్త్రీశక్తి భవనం కంటే ఏడేనకలు ప్రారంభించిన సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఫారెస్ట్ ఆఫీస్ మొదలైన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం పూర్తిచేసుకొని వాటిని ఉపయోగంలోకి తెచ్చుకొని కార్యకలాపాలు సాగిస్తుంటే... ముందుగా ఏర్పాటు చేసిన స్త్రీశక్తి భవనంలో వెలుగు కార్యక్రమాలు జరపటానికి వచ్చిన ఇబ్బంది ఏమిటంటున్నారు ప్రజలు. ప్రతినిత్యం క్రయవిక్రయాల కోసం ఆస్తుల రిజిస్ట్రేషన్ ల కోసం ఎంతోమంది సబ్ రిజిస్టార్ ఆఫీస్ కు రాకపోకలు చేస్తూ ఉంటారు వారికి లేని ఇబ్బంది వెలుగు కార్యక్రమాలు నిర్వహించడానికి ఏమిటి అడ్డు ? అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇదంతా అధికారులు నిర్లక్ష్యమేనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఖాళీగా ఉన్న స్త్రీ శక్తి భవనం కిటికీలు దర్వాజాలు చదలుబట్టి ఊడిపోవడం వల్ల రాత్రులు ఈ భవనం మందుబాబులకు,అసాంఘిక కార్యక్రమాలకు నేలవుగా మారుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న స్త్రీ శక్తి భవనాన్ని వేంటనే ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజిబుల్ పోలీసింగ్ అమలుచేయాలి..



**ఖమ్మం సూర్య బ్యూరో..** వ్యవస్థీకృత నేరాల నియంత్రణకు దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళ్లడం ద్వారా ఉత్తమ ఫలితాలు వస్తాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. నెలవారీ నేర సమీక్ష సమావేశం గురువారు పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విధిగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని తద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. ఎట్టి పరిస్థితులలో పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా జరుగరాదని, పోలీసు, మైనింగ్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా పెడుతూ ఇసుక అక్రమ రవాణా పూర్తిగా కట్టడి చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలకు సీజ్ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. నిబంధనలు విరుద్ధంగా సరిహద్దు రాష్ట్రాల నుండి ఇసుకను అక్రమంగా తరలించే వాహనాలు దొరికినవి దొరికినట్లు సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకాలపాల కట్టడికి సమాచార సేకరణలో క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని జూదం, కోడి పందెలు, బహిరంగ మద్యం సేవించడం,అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిఘా వ్యవస్థకు ప్రధాన ఆయుధంగా మారిన సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేనుసైతం, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు,విచారణలో ఎస్సీ ఎస్టీ, పోక్సో అండ్ యన్ డి పి యస్ యాక్ట్ కేసులతో పాటు దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, తీవ్రమైన కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు.జిల్లా వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, గ్రామీణ రహదారుల్లో జరుగుతున్న ప్రమాద ఘటన ప్రాంతాలకు చేరుకొని, ప్రమాదాల గల కారణాలు విశ్లేషించి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించేందుకు దృష్టి సారించాలని అన్నారు. ప్రధానంగా ఖమ్మం రూరల్ ,కొణిజర్ల ,వైరా ప్రాంతాలలో వేగ నియంత్రికలు, సూచిక బోర్డుల ఏర్పాటు చేయడం , వివిధ గ్రామాలు, ప్రాంతాల నుంచి అనుసంధానం చేసే రోడ్లపై అవసరమైన చోట్ల వేగ నియంత్రికలు నిర్మించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ గణేష్, ఏసీపీలు రమణమూర్తి, రఘు, ప్రసన్న కుమార్, సాంబరాజు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు..

**పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి ఎంపీపీ మొండెం లలిత**



**మధిర :సూర్య (మేజర్ న్యూస్)** నిండు జీవితానికి రెండు చుక్కలు.. పోలియో మహమ్మారి నుంచి పిల్లలను కాపాడుకునేందుకు ఏటా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం చేపడుతోంది.. అయితే రాష్ట్రవ్యాప్తంగా మార్చ్ 3వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు అందించనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు అధ్యక్షతన పల్స్ పోలియో అవగాహనపై మండలం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ మొండెం లలిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మార్చి 3వ తేదీ నుంచి మూడు రోజులపాటు మండలంలో పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో మండలంలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మొదటిరోజునే 90శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని, మిగతా పిల్లలను గుర్తించి తదుపరి రెండు రోజుల్లో పోలియో చుక్కలు వేయాలన్నారు. పోలియో కేంద్రాలతోపాటు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత గారు, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రభాకర్, మునిసిపల్ మేనేజర్ రవీందర్,వైద్య అధికారులు, పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ ఫస్ట్ డే ఎగ్జామ్

జిల్లా వ్యాప్తంగా సెకండ్ ఇయర్ జనరల్,ఒకేషనల్ కలుపుకుని 17,707 మంది స్టూడెంట్స్ ఎగ్జామ్ రాయాల్సి ఉండగా,16540 మంది ఎగ్జామ్ కు అటెండయ్యారు.మిగిలిన 467 మంది ఆబ్సెంటయ్యారు.వీరిలో జనరల్ ఎగ్జామ్14906 మంది రాయాల్సి ఉండగా,14524 మంది స్టూడెంట్స్ అటెండయ్యారు.మిగిలిన 382 మంది ఆబ్సెంట్ అయ్యారు.ఒకేషనల్ ఎగ్జామ్ 2101 మంది స్టూడెంట్స్ ఎగ్జామ్ రాయాల్సి ఉండగా,2016 మంది అటెండయ్యారు.మిగిలిన 85 మంది ఆబ్సెంట్ అయినట్లు రవిబాబు తెలిపారు.జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మంలోని గర్ల్స్ జూనియర్ కాలేజ్ ఎగ్జామ్ సెంటర్ ను విజిట్ చేసినట్లు రవిబాబు తెలిపారు.హెచ్ పీసీ,డీఈసి,ఫ్లైయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ ఎగ్జామ్ సెంటర్స్ ను విజిట్ చేసినట్లు పేర్కొన్నారు.

# కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

ఖమ్మం, (సూర్య బ్యూరో): కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పెండింగ్ కోర్టు కేసులపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వివిధ శాఖలకు సంబంధించి టైం బాండ్ కేసులు, డైరెక్షన్స్, ధిక్కార, రిట్ పిటిషన్స్ ఉన్నట్లు ఆయన తెలిపారు. రిట్ పిటిషన్లపై సరైన కౌంటర్లు ఫైల్ చేయాలన్నారు. ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. టైం బాండ్ కేసులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డైరెక్షన్ మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసుల పరిష్కారం పై వారం వారం సమీక్ష చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిపివో హరికిషన్, డిఇఓ సోమశేఖరశర్మ, మత్స్య శాఖ ఏడి ఆంజనేయ స్వామి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఆర్టీసీకి మేడారం ఆదాయం రూ.3 కోట్ల 53 లక్షలు.

ఫిబ్రవరి 18 నుంచి 25 వరకు జరిగిన మేడారం జాతరకు తిరిగిన బస్ ల ప్రయాణం ద్వారా ఖమ్మం ఆర్టీసీ సంస్థకు 3కోట్ల 53 లక్షల 85,055 వేల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ రీజియన్ ఆర్ఎం సిహెచ్.వెంకన్న తెలిపారు.ఉమ్మడి జిల్లాలోని ఆరు డిపోల నుంచి మేడారం జాతరకు ప్రయాణికుల సౌకర్యార్థం 310 బస్ లు తిరిగినట్లు పేర్కొన్నారు.మొత్తం బస్ లు 3080 ట్రిప్పులతో 63లక్షల 93 వేల కిలోమీటర్లు తిరిగినట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకం కింద 1లక్ష 46 వేల 281 మంది మహిళలు ఉచితం గా బస్ లో ప్రయాణం చేశారు.మగవారు 90వేల 628 మంది టిక్కెట్ తీసుకుని ప్రయాణించినట్లు తెలిపారు.మొత్తం ప్రయాణికులు 2లక్షల 36 వేల 909 మంది ప్రయాణికులు ప్రయాణం చేశారన్నారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి

రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం చాలామంది మద్యం తాగి వాహనాలు నడపడం కాగా.. మరొకటి మైనర్ల డ్రైవింగ్ అని పెర్కొన్నారు. కొద్దిరోజులుగా విద్యార్థులు, మైనర్లు బైకులు, కార్లు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన ట్రాఫిక్ పోలీసులు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 59 మైనర్ల వాహనాలను సీజ్ చేసి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాహనాలు ఇచ్చి ప్రోత్సహించడం వల్ల తెలిసీ తెలియని డ్రైవింగ్ చేస్తున్నారన్నారని, దీంతో ప్రమాదాల గురువుతున్నారని తెలిపారు. తరచూ మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులను, వాహనాల యజమానులను సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఆ కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు గురించి అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తద్వార విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఈరోజు నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న 54 వాహనాలను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్ తీసుకొచ్చిన వాహనదారులకు తిరిగి వాహనాలు అప్పగించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ రావు, ఎస్సై రవి, ఆర్ఎస్సై సాగర్ పాల్గొన్నారు.

## ఖమ్మం యువతి ప్రతిభ..

ఖమ్మం పోలీస్ శిక్షణ కేంద్రంలో అవుట్ సోర్సింగ్ పని చేస్తున్న శృతి తల్లి పుల్లమ్మ, తండ్రి పెయింటర్ గా బయట పనులు చేస్తూ జీవనం సాగిస్తూ..తన ఇద్దరి పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహించడంతో కష్టపడి చదువుకున్నారు. ఈ క్రమంలో పెద్ద కుమార్తె శృతి ఇటీవల వెలువడిన ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లో ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు.ఎక్సైజ్ కానిస్టేబుల్ ,గురుకుల స్కూల్ లైబ్రరియన్, ఈఓ వుమెన్ చైల్డ్ వెల్ఫేర్, గురుకుల డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌గా ఉద్యోగం సాధించారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ని కలసిన కుటుంబ సభ్యులను అభినందించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి, ఇంటర్మీడియట్ వరకు గురుకుల పాఠశాల అండ్ కాలేజ్, డిగ్రీ ఫార్మసీ, పీజీ ఎంఏ సోషియాలజీ (ఉస్మానియా యూనివర్సిటీ) మాస్టర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ చదువుకున్నారు. కార్యక్రమంలో సిటిసి ఆర్. ఐ తిరుపతి పాల్గొన్నారు.

## 4న సత్తుపల్లిలో గ్రీవెన్స్ డే

ఖమ్మం సూర్య బ్యూరో.. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని (మార్చి 4న సోమవారం నాడు) సత్తుపల్లి పట్టణం, వేంసూరు రోడ్ లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించి, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

## పంట మార్పిడి వ్యవసాయం వల్ల రైతులకు లాభాలు

### జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల



మధిర :సూర్యా (మేజర్ న్యూస్) రైతులు లాభసాటి వ్యాప్ వ్యవసాయం చేయాలని తద్వారా రైతులు లాభాలు నిర్మల అన్నారు గురువార మండల పరిధిలోని నాగవరప్పాడు గ్రామంలో మొక్కజొన్న, మిర్చి, పెసర పంటలను ఆమె పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఒకే పంటను ప్రతి సంవత్సరం సాగు చేయడం వల్ల ధరలు తగ్గి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, మార్కెట్లో డిమాండ్ గల పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే వానాకాలంలో పత్తి, కంది, అపరాలు పంటలతో పాటు ఉద్యానవన పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర ఏవో శ్రీనివాసరావు , ఏఈఓలు నికిత, సిందూర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం పౌండేషన్ కు బియ్యం, దుస్తులు వితరణ




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సప్తపది లయన్స్ క్లబ్ వివం బంజర్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు పొట్రూ వెంకటేశ్వరావు కుమార్తె శ్రీ రమ్య పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం లోని అన్నం పౌండేషన్ కింటా బియ్యం, రూ. 3 వేలు విలువ చేసే దుస్తులు వితరణగా అందజేసారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే లీఫ్ సంవత్సరం ఫిబ్రవరి 29 తేది పుట్టిన రోజు జరుకోవడం ప్రత్యేక సంతరించుకుంది. ఈ సందర్భంగా పలువురు శ్రీ రమ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిరు వ్యాపార మహిళల సమస్యలు అవకాశాలపై పరిశోధన

### గోరంట్ల స్వప్నకు డాక్టరేట్ ప్రధానం

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



ఫిబ్రవరి 29 ఖమ్మం నగరం రోటరీ నగర్ కు చెందిన గోరంట్ల స్వప్న కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ నరసింహాచారి డాక్టరేట్ ను ప్రకటించారు అర్థశాస్త్ర విభాగంలోని రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. స్వరూపరాణి పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో చిరు వ్యాపార మహిళల సమస్యలు, అవకాశాలు ఖమ్మం జిల్లాలో ఒక అధ్యయనం అను అంశంపై స్వప్న తన సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించడం జరిగింది తన పరిశోధనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, కృతజ్ఞతలు తెలిపారు

## చిన్నారులకు పల్స్ పోలియో తప్పనిసరి : ఎంపీపీ




ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కల మందు వేయించాలని ఏన్కూర్ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి కోరారు. గురువారం స్థానిక రైతు వేదిక నందు నిర్వహించిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ వరలక్ష్మి మాట్లాడుతూ మండలంలో పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆదివారం ఉదయం 6:00 నుంచి సాయంత్రం 6 గంటల వరకుపోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఇందుకుగాను 19 కేంద్రాలు, రెండు రూట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.ఆరోజు వేయించని పిల్లల కోసం 4,5 తేదీల్లో వైద్య సిబ్బంది. ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, ఎండిఓ రమేష్, డాక్టర్లు రాములు, మౌనిక, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, ఏపీఎం హరి నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ,వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం

# మేము వండలేము...!



పుస్తెలతాడు లు కుదవ పెట్టి వంటలు చేయలేము

నేటి నుంచి మధ్యాహ్నం భోజనం వంటలు చేయం

బిల్లులు రాక మధ్యాహ్నం భోజన వర్కర్స్ నిరసన

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్** ఇచ్చేదే అరకొర...అరకొర, అది కూడ నెలల తరబడి పెండింగ్ బిల్లులు... పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం బిల్లులు చెల్లించటం లేదు... నిత్యవసర సరుకులు అప్పులు ఇవ్వటం లేదు. పుస్తెలతాడులు తాకట్టు పెట్టి మధ్యాహ్నం భోజనాలు వండిపెడుతున్నాం.ఇక మా వల్ల కాదు.... శుక్రవారం నుంచి వంటలు నిలిపివేయనున్నట్లు నిర్వహకులు పేర్కొన్నారు.నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం మధ్యాహ్నం భోజనం వర్కర్స్ నిరసన కార్యక్రమం చేపట్టారు.గత ఆరు నెలల నుంచి బిల్లులు చెల్లించపోవటం తో పాటు వేతనాలు కూడా ఇవ్వడం లేదని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఆరు నెలల నుంచి బిల్లులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వ్యాపారులు నిత్యవసర సరుకులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే ఇచ్చేది అరకొర చార్జీలు ఆపై నెలల తరబడి పెండింగ్ వలన త్రివర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం కోడిగుడ్డుకు 5 రూపాయలు చెల్లిస్తుందన్నారు. రూ.7 రూపాయలు చెల్లించి విద్యార్థులకు వడ్డిస్తున్నామని అన్నారు. అదనపు భారమును తాము భరిస్తున్నామని అన్నారు. గ్యాస్ కూడా సరఫరా చేయటం లేదని మండిపడ్డారు. వందల మంది విద్యార్థుల కోసం పుస్తెలతాడులు చదవబెట్టి పెట్టుబడి పెడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లులు చెల్లించకపోతే శుక్రవారం నుంచి తాము విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు వంటలు చేసేది లేదని హెచ్చరించారు. తమ బాధలు అర్థం చేసుకొని వెంటనే పెండింగ్ బిల్లులు, వేతనాలు,గ్యాస్ అందించాలని కోరారు.ఈ సమస్యలపై స్థానిక హెచ్ఎం కు నిర్వాహకులు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు పూజల అనసూయ, పి నాగమణి,కే మల్లమ్మ, పి విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నుంచి రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జి పై అధికారులు తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి

-నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు.



వైరాసూర్యమేజర్ న్యూస్:ఖమ్మం నుంచి రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జి పై అధికారులు తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి అని, ప్రమాదపు పరిస్థితుల్లో ఉన్న బ్రిడ్జి కి ప్రత్యామ్నాయం గా నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం పినపాక బ్రిడ్జి పై అధికారులు రెండు వారాల క్రితం తీసి ఎలాంటి మరమ్మతులు చేయకుండా వదిలేసిన గుంతలు వద్ద సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ పినపాక బ్రిడ్జి పై గుంతలు మూలంగా అనేకమంది ప్రమాదాలకు గురి అయిన అధికారులు స్పందించడం లేదని అన్నారు, 1990 దశకం ప్రారంభంలో నిర్మాణం చేసిన బ్రిడ్జి ప్రమాదపు పరిస్థితుల్లో ఉందని భారీ వాహనాలు బ్రిడ్జి పై నుంచి వెళ్ళే టప్పుడు బ్రిడ్జి మొత్తం షేక్ అవుతుంది అని వెంటనే నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, నీటి సంఘం మాజీ ఛైర్మన్ కొల్లా వెంకటేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజోజ్ రమణ, కోటా ప్రేమ్, పుప్పాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే మట్టా రాగమయి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...





సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ పెనుబల్లి మండలంలో జరిగిన పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. పెనుబల్లి మండలం చిన్నా తండా, తుమ్మలపల్లి గ్రామాలలో వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులు తులసి, భార్గవి, లక్ష్మీ, కార్తీక్ లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ శాఖలో పంతులు సేవలు అభినందనీయం

-డి ఈఈ వెంకటేశ్వరరావు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (29) :** యన్ ఎస్ పీ ఇరిగేషన్ సబ్ డివిజన్ నెంబర్ 2 లో లస్కర్లకు చేదోడు, వాదోడుగా ఉంటూ, తన సొంత వారిలాగా కల్మషం లేకుండా మంచి మనస్సు తో నిరంతరం విధులు నిర్వహిస్తూ, లస్కర్లకు ఆదర్శవంతు గుగులోత్ పంతులు అని ఎన్ఎస్పి డి ఈఈ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని యన్ ఎస్ పీ కార్యాలయంలో గత 35 సంవత్సరాల నుండి లస్కర్ గా విధులు నిర్వర్తిస్తూ,పంతులు నేడు పదవీ విరమణ కార్యక్రమంలో యన్ ఎస్ పీ అధికారులు ,తోటి సిబ్బంది పంతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో యన్ ఎస్ పీ అధికారులు డి ఈ శర్మ, ఏ ఈ పద్మరాజు, సాయిరాం, సజ్జన్ పాల్, లస్కర్లు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైవర్ల సంఘం పాత కమిటీని రద్దుచేసి నూతనంగా ఎన్నికలు నిర్వహించాలి

**సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకోవాలని సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్ డిమాండ్ గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బోయినపల్లి రామారావు గౌడ్ మాట్లాడుతూ యం.డి.అబ్దుల్ హాకీం తన ఉద్యోగ బాధ్యతల నుండి సస్పెండ్ అయినా కూడా సంఘ సభ్యులకు తెలియకుండా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులుగా కొనసాగినారని ప్రధాన కార్యదర్శి అయిన డి. వేణుగోపాల్ ను తనకు తానుగా రాజీనామా చేసే విధముగా ఒత్తిడి చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు తెలియకుండా తనకు అనుకూలమైన వ్యక్తి అయిన టి.పంతులు ను ప్రధాన కార్యదర్శిగా నియమించారని , జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి, పంతులు నియమించటంలో అబ్దుల్




హాకీం తప్పు చేశారని ప్రశ్నించిన కారణంగా బి. రామారావు ను అసోసియేట్ అధ్యక్షులను పదవి నుండి సాధారణ సభ్యత్వం నుండి తొలగించారని , ఆరోపించారు.ప్రశ్నించిన ప్రతి కార్యవర్గ సభ్యులను తొలగిస్తూ వారి స్థానములలో క్రొత్త వారిని నియమించటం సంఘ బైఆలకు వ్యతిరేకముగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు . దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘములోని ముఖ్య సభ్యులను అనధికారికముగా తొలగించి క్రొత్త వారిని ఏకపక్షముగా నియమించుట సంఘ సభ్యులు కాని వారిని సంఘ భవనములోనికి అనుమతించి సంఘ సభ్యులకు స్వేచ్ఛ లేకుండా చేయుట సంఘము ధనమును దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు . యం.డి.అబ్దుల్ హాకీం చేసే సంఘ వ్యతిరేక కార్యక్రమాలను ఖండిస్తూ ఉమ్మడి జిల్లాలో సమావేశములు 18-02-2024న కొత్తగూడెం భద్రాచలంలో 25-02-2024న ఖమ్మం డివిజన్లలో మీటింగులు పెట్టి సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్న యం.డి. అబ్దుల్ హాకీం ను సంఘం నుండి తొలగించుటకు అవిశ్వాస తీర్మానములు పెట్టి (జనరల్ బాడీ) సాధారన సభ్యుల అభిప్రాయములతో కూడిన సంతకాలు సేకరించి రాష్ట్ర సంఘ అధ్యక్షుల వారికి సమర్పించి ప్రస్తుతము ఉన్న జిల్లా అధ్యక్షులను తొలగించి అతి త్వరలో జిల్లా సంఘమునకు బైలాను అనుసరించి ఎన్నికలు జరిపించేందుకు తీర్మానాలు చేయడమైనదని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజీకే మూర్తి , గౌరవ అధ్యక్షు కే వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు గడ్డం రాములు , ప్రధాన కార్యదర్శి దాసరి వేణుగోపాల్ , కోశాధికారి ఎస్పీ ప్రసాద్ , టౌన్ ప్రెసిడెంట్ ఎల్ గంగన్న లు పాల్గొన్నారు .

# పేదలకు భూ పంపిణి చేపట్టాలి..

**సాగుదారులకు పోడుపై హక్కులు కల్పించాలి...**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి29)పేదల వద్ద భూమి లేకపోవటంతో అంతరాలు తగ్గటం లేదని, పేదలకు ప్రభుత్వ భూమిని పంపిణిని చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లి మండలం మాణిక్యారంలో చల్లా వెంకన్న అధ్యక్షతన పోడుదారుల సదస్సు జరిగింది. ఈసదస్సులో కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ సమగ్ర భూ పంపిణికి కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయాలన్నారు. దేవాదాయ, పోరంబోకు, శిఖం, అసైన్డ్, మిగులు భూములను పేదలకు పంచటంతో పాటు పోడు సాగు చేసుకుంటున్న పోడుదారులందరికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. పోడుకు హక్కులు లేవనే కారణంతో పేదల నుండి పోడును వెనుకకు తీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని దీనిని పేదలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పేదలకు సాగు భూమి, ఇండ్ల స్థలాలు,పోడుకు హక్కుల పై మార్చి 2న ఖమ్మంలోని మంచికంటి హాల్లో జిల్లా సదస్సు జరుగుతుందన్నారు. దీనిలో పేదల సమస్యలపై చర్చించి పోరాట కార్యచరణ తీసుకోవటం జరుగుతుందన్నారు. సదస్సును జయప్రదం చేయాలనికోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు యనమనగండ్ల రవి, భూక్యా రమేష్, కల్తీ భద్రయ్య, కరపటి అరుణ, శ్రీను, మల్లమ్మ, కృష్ణవేణి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగాల కల్పిస్తామని మోసం చేసిన నిందితుల అరెస్టు

**నకిలీ డాక్యుమెంట్లు,ల్యాప్ట్యాఫ్,సెల్ ఫోన్లు స్వాధీనం...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 29)ఉద్యోగాల ఇప్పిస్తామని యువతియువకుల కుటుంబాల నుండి డబ్బులు వసూళ్లు చేసి మోసం చేసిన వ్యక్తులను గురువారం అరెస్టు చేసినట్లు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి,ఎస్సై ఎన్.రాజారాంలు తెలిపారు.కారేపల్లి మండలం భాగ్యనగర్తండాకు చెందిన గుగులోత్ ప్రేమ్కుమార్,అతని భార్య బానోత్ శోభన లు కలిసి బానోత్ తులసిరాం తో పాటు అతని బంధువులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి వారి నుండి రూ. 1.87 కోట్లు వసూళ్లుచేసి అ డబ్బుతో జలసాలకు ఖర్చు చేశారు. బాధితులకు ప్రభుత్వ ఉద్యోగాలు చూపించక పోగా తీసుకున్న పైకం సైతం ఇవ్వక పోవటంతో మోసపోయినట్లు తలంచి వారు పోలీసులకు పిర్యాదు చేశారు. దీనిపై గుగులోత్ ప్రేమ్కుమార్, బానోత్ శోభన లను అరెస్టు చేయటంతో పాటు వారి వద్ద నుండి హీరో హెూండాయాక్టీవా స్కూటీ, లాప్ట్యాప్,5 సెల్ ఫోన్లు పెన్ డ్రైవ్, నకిలీ డాక్యుమెంట్లను స్వాదీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందుతులను రిమాండ్కు తరలించటం జరిగిందన్నారు.

# బీఆర్ఎస్ కు వరుస షాక్ లు

**తాజాగా 59వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ లోకి**

**-మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన లలితా రాణి**



ఖమ్మం,(సూర్య బ్యూరో): ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతూ వస్తున్నాయి. తాజాగా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 59వ డివిజన్ కార్పొరేటర్ బట్టపోతుల లలితా రాణి మంత్రి పొంగులేటి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. దానవాయిగూడెం పర్యటన సందర్భంగా బుధవారం రాత్రి జరిగిన ఓ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు మరో వంద కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరాయి. వీరికి మంత్రి పొంగులేటి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# వివాహ వేడుకకు హాజరైన ప్రముఖులు




సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 29) మండలంలోని భల్లునగర్తండాలో గురువారం జరిగిన ఐవోసీఎల్ ఇంజనీర్ బానోత్ తరుణ్ వివాహ రిసెప్షన్ వేడుకకు ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు హాజరైనారు.వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ వేడకకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.జడ్పీటీసీ వాంకుడోత్ జగన్,బెల్ కంపెనీ మేనేజర్ గుగులోత్ రవి,మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, మండలపరిషత్ సోసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదర వీరప్రతాఫ్(టోనీ)మల్లెల నాగేశ్వరరావు, వాంకుడోత్ గోపాల్, గుగులోత్ భీముడు,ఎస్కె.సైదులు, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, మాలోత్ కిషోర్,అడపా పుల్లారావు, బానోత్ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యకాంతి మధ్య.... పచ్చని పంటపొలాల్లో...!



ఖమ్మం/కల్లూరు(సూర్య బ్యూరో): ఎప్పుడూ ప్రజా క్షేత్రంలో బిజీబిజీగా ఉండే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కల్లూరు మండలంలోని నారాయణపురం వ్యవసాయక్షేత్రంలో గురువారం ఉదయం కాసేపు సేదతీరారు. తన వ్యవసాయక్షేత్ర ప్రాంతంలో కలియతిరుగుతూ వరి, మిరప, మామిడి పంటలను పరిశీలించారు. మధ్య పచ్చని పంటపొలాల్లో తిరుగుతూ ఉత్సాహంగా గడిపారు



# మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, (సూర్య, బ్యూరో): గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుని కలిసి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని, అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కళాశాల భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మంని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ భోధన సిబ్బంది వసతి గృహాలు, మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్నింటినీ పరిగాణలోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని, రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థ ను ఆదేశించారు

# పెద్దమ్మతల్లి ఆలయంలో ఘనంగా పోతురాజు ప్రతిష్ట..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 29) కారేపల్లిలోని పురాతన దేవాలయమైన పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం పోతురాజు ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లి ఆలయంలో పోతురాజు విగ్రహం లేకపోవటం గ్రామస్తులు ఐక్యంగా కదిలి ప్రతిష్ట కార్యక్రమాన్ని వేదపండితుల సమక్షంలో మంత్రోచ్ఛరణ మధ్య చేపట్టారు.ఈసందర్భంగా పెద్దమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టతో గ్రామంలో సందడి నెలకొంది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తురక నారాయణ,రాంబాబు,మేకల మల్లయ్య, జడల వెంకటేశ్వర్లు,డొకెన రవీందర్, పోతు నర్సయ్య,మైప నర్సింహ,తాళ్లూరి చంద్రయ్య, అద్దంకి వీరభద్రచారా,ట నాగవెల్లి ప్రభాకర్,సంగు నాగయ్య, జూపల్లి సరోజాస బోళ్ల కోమరయ్య, పెర్ని వెంకటేశ్వర్లు,పోతు రాములు,సుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-స్లూయిజ్‌లను రిపేరు చేయించాలి.
-పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై నిర్దిష్టమైన సర్వే చేపట్టాలి.
- కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించిన సిపిఎం బృందం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాచలం గోదావరి కరకట్ట పనులను త్వరితగతిన, నాణ్యతా ప్రమాణాలతో నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిపిఎం బృందం రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేసింది. 700 మీటర్లు కరకట్ట పొడిగింపుకు గత బి ఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం, కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలం గోదావరి ముప్పు ప్రాంతాలను పరిధిలోకి తీసుకొని కరకట్ట పనులు ప్రారంభించడం శుభ పరిణామం అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. సుభాష్ నగర్ ప్రాంతం నుండి శిశు మందిర్ వరకు 700 మీటర్లు చేపట్టిన కరకట్ట నిర్మాణ పనులను సిపిఎం బృందం గురువారం పరిశీలించింది. ఈ నేపథ్యంలో నాయకులు మాట్లాడారు. ప్రారంభించిన భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణ పనుల లో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలన్నారు. భద్రాచలం కరకట్ట నిర్మించి ఏండ్లు గడిసిపోయినందున కరకట్ట బీటలు భారీ కృంగిపోయిందని, స్లూయిజుల మెయింటెనెన్స్ సరిగా లేదని గోదావరి వరదలు వచ్చే సమయంలోనే అధికారులు హడావుడి చేయడం తప్ప శాశ్వత పరిష్కారము చూపించడం లేదని, గోదావరి వరదలు వచ్చిన ప్రతిసారి పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల కరకట్ట ఎత్తు పెంచి, పొడిగించి పటిష్ట పరచాలని, స్లూయిజ్ లను శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై నిర్దిష్టమైన సర్వే చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కరకట్ట పొడిగింపు నిర్మాణం పనులకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ డి.ఇ మధుసూదన్ రావు ను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలతో కరకట్టను పూర్తి చేయడంతో పాటు, పంట మోటార్లను నష్టపోతున్న రైతులకు తగిన నష్టపరిహారం అందే విధంగా కృషి చేయాలని వారు డిఈని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, సీనియర్ నాయకులు బివిజి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విలువలు ఉన్న వ్యక్తులు ఎప్పటికీ ఓడిపోరు

-స్వచ్ఛ రాజకీయాలు ఎన్నటికీ చెరిగిపోవు
-మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
- అవిశ్వాసంలో నెగ్గిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ ని అభినందించిన గుమ్మడి
-గుమ్మడిని సత్కరించిన కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** విలువలు ఉన్న వ్యక్తులు ఎప్పటికీ ఓడిపోరని, స్వచ్ఛ రాజకీయాలు ఎన్నటికీ చెరిగిపోవని, కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి కంకణం కట్టుకుని పనిచేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అవిశ్వాసంలో నెగ్గడం అందుకు నిదర్శనమని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. గురువారం కొత్తగూడెంలోని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి స్వగృహానికి గుమ్మడి నరసయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్యను కాపు సీతాలక్ష్మి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం గుమ్మడి మాట్లాడుతూ నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ శ్రమకు ఎప్పుడూ విజయమే వరిస్తుందని, స్వార్థ రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అవిశ్వాసంలో నెగ్గడం శుభపరిణామమన్నారు. అనంతరం కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించి నిరాడంబరమైన జీవితాన్ని సాగిస్తున్న గుమ్మడి నరసయ్య ఆశీస్సులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెద్దల ఆశీర్వాదం.. ప్రజల అభిమానం ఉన్నంతవరకు నిస్వార్థంగా సేవలు అందించేవారికి ఎప్పుడూ విజయమే సాధిస్తారని తెలిపారు.

## ఆదివాసీలకే మహబూబాబాద్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు స్థానంలో అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసీలకే టికెట్ కేటాయించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పొలిటి బ్యూరో సభ్యులు కోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఆరు లక్షలు ఉన్న ఆదివాసీలను కాదని మూడు లక్షలు ఉన్న లంబాడి తెగకు ఇవ్వటం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు పునరాలోచించుకుని ఆదివాసీలకే టికెట్ కేటాయించాలని లేనియెడల ఆదివాసి సమాజం నుండి ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



-కౌన్సిలర్ బండి నరసింహారావు

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తి 19వ వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆ వార్డు కౌన్సిలర్ బండి నరసింహారావు పాల్గొని మాట్లాడారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇచ్చి పిల్లలకు తమ ఇంట్లో కొబ్బరి బొండాలలో, పాత టైర్లలో, పూల కుండీలలో నీటిని నిలువ ఉంచకుండా చూసుకోవాల్సిందిగా కోరుతూ తగు జాగ్రత్తలు వివరించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధువరన్,హెచ్ ఈ ఓ రాంప్రసాద్, ఎల్‌టి వీరన్న, ఏఎన్ఎం సూపర్వైజర్ శారద, ఏఎన్ఎం అన్నపూర్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లాకే తలమానికం లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు

-ఘనంగా ముగిసిన ఆర్జేయం రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–పట్టణపరిధిలోని రామవరం సాధన క్రికెట్ స్టేడియంలో గత 15 రోజులుగా జరుగుతున్నా రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షులు యెర్రా కామేష్ అధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ప్రవీణ్ మెమోరియల్ ఆర్జేయం కప్ సీజన్ 2 క్రికెట్ పోటీలు గురువారంతో ముగిశాయి.ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఫైనల్ పోటీల్లో రెల్లి రాయల్స్ జట్టు, లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు తలపడ్డాయి. లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో ఏడు వికెట్లను కోల్పోయి 79 పరుగులను చేసింది.అనంతరం 80 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో రెల్లి రాయల్స్ జట్టు ఆదిలోనే తడబడి వెంట వెంటనే వికెట్లను కోల్పోయింది.రెల్లి రాయల్స్ జట్టు కేవలం 10 ఓవర్లలో 52 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయి ఓటమిపాలైంది.విజేతలైన లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు కెప్టెన్ చందు,జట్టు సభ్యులకు స్వెరోస్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి హరిబాబు కప్ ని అందజేశారు.ఈ సందర్భంగా స్వెరోస్ జిల్లా అధ్యక్షులు హరిబాబు మాట్లాడుతూ జిల్లా నలుమూలల జరుగుతున్న క్రికెట్ పోటీల్లో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు పాల్గొంటూ విజయాలను తన ఖాతాలో వేసుకుంటుందని అన్నారు.విజయం అసాధ్యం అనుకున్న అనేక సందర్భాలలో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టులోని బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ వేస్తూ వికెట్లను పడగొడుతూ జట్టుకు విజయాన్ని అందిస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులో లక్ష్మీ స్పోర్ట్స్ జట్టు జిల్లాకే తలమానికంగా నిలుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్వెరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య క్రికెట్ పోటీల నిర్వాహకులు సాయి,శరత్,నున్న శివ,లింగేష్, లక్కీ పండు, యెర్రా శ్రీనివాస్, సాధన నరేష్ ,భరత్ అగర్వాల్, టింకు, తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఫంక్షన్ హాల్ కు శంకుస్థాపన

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) – మండలంలోని లక్ష్మీపురం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి ఆవరణలో ఎంపీ నిధుల నుండి రూ 1కోటితో నూతనంగా నిర్మించనున్న ఫంక్షన్ హాల్ కు గురువారం భూమి పూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహకారంతో ఎంపీ లాడ్ నిధుల క్రింద మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీలలో సుమారు రెండు కోట్ల 29 లక్షల 71000 రూపాయలతో నూతన ఫంక్షన్ హాల్, సిమెంటు రోడ్లు, సైడ్ డ్రైనేజీలు మంజూరు అయ్యాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోతురెడ్డి వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీపురం బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పోతిరెడ్డి గోవింద రెడ్డి, ,లక్ష్మీపురం మాజీ సర్పంచులు సోంపాక నాగమణి,గద్దల ప్రకాష్ ,సొసైటీ డైరెక్టర్ మేడగం రామిరెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ పాలెం దివాకర రెడ్డి, తోకల రమణ,బందెల వెంకటేశ్వర్లు, లక్ష్మీపురం గ్రామ సెక్రెటరీ కిరణ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



అశ్వారావుపేట టౌన్, (మేజర్‌న్యూస్)–అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వెంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయానికి వచ్చిన హుండీ ఆదాయాన్ని గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో లెక్కించారు. ఆలయంలో ది.17.01.2024 నుండి 29.02.2024 వరకూ హుండీ ఆదాయాన్ని కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు బెయిల్‌సింగ్ పర్యవేక్షణలో లెక్కించారు. కాగా రూ.61,616ల హుండీ ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ అధికారి బి సూర్య ప్రకాష్‌రావు, చైర్మన్ బిర్రం రమాదేవి, గ్రామ పెద్దలు నరాల శ్రీనివాస్, జక్కుల జగదీష్, నారం జగదీష్, ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి - పిడిఎస్ యు

టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- అదిలాబాద్ జిల్లా మాంగ్లూర్ల గ్రామంలో ఇంటర్ విద్యార్థి శివకుమార్ ఇంటర్ పరీక్షలో నిమిషం నిబంధన మూలాన పరీక్ష రాయలేకపోయానని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడనీ,అతని మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఆ విద్యార్థి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి జె గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలనంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొత్త సీసాలో పాత సారా లనే ఉందని గత ప్రభుత్వ వైఖరిని అమలు చేస్తూ పేరుకు మాత్రం ప్రజాపాలనని చెప్తుందని రాష్ట్రంలో




రవాణా సౌకర్యమే సరిగ్గా లేనటువంటి గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇలాంటి క్రమంలో పరీక్షలకు తగిన సమయంలో విద్యార్థులు ఎలా హాజరవుతారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇటు విద్యార్థులకు ఎన్నో హామీలను ఇచ్చి నేడు వారు చెప్పిన సమయానికి అమలు చేస్తున్నారా..హామీలను నీటి మీద రాతల్లా మార్చిన ఈ ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని, నిమిషం నిబంధనతో విద్యార్థి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో రాష్ట్రస్థాయి ఎంపిక పరీక్షల్లో కూడా ఇదే వైఖరి నెలకొన్నదని దీని మూలాన పేద బలహీన వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఈ నిబంధనలను సడలింపు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 18నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలి - సీఐటీయూ




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - పీఎంహెచ్ హాస్టల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, క్యాటరింగ్ విధానం రద్దు చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15600 వేతనం ఇవ్వాలని, ప్రతినెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని, డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పీఎంహెచ్ హాస్టల్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె 3వ రోజు సమ్మె ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ప్రారంభించారు. అనంతరం జయ అధ్యక్షతన జరిగిన సభలో నబి పాల్గొని మాట్లాడుతూ సమ్మె ప్రారంభం రోజు సమ్మె శిభిరం వద్దకు వచ్చిన డీడీ, ఏటీడీఓ గార్లు వెంటనే పై అధికారులకు తెలిపి తక్షణం వేతనాలు వచ్చే విధంగా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నేటికీ మూడు రోజులు ఐనా ఇప్పటికీ సమస్య పరిష్కారం కావట్లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె లో కుంజ జయ, ఈసం స్వరూప,హలావత్ అనిత, పాయం విజయ భారతి, తోలెం సుజాత, తాటి భారతి,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మా జీతాలు మాకు ఇప్పించండి

-అధికారులను వేడుకుంటూ వసతిగృహ కార్మికుల ధర్నా.




పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) -మా జీతాలు మాకు ఇప్పించండి బాంచన్ మీ కాళ్లు మొక్కుతాం అంటూ వసతి గృహ కార్మికులు అధికారులను వేడుకుంటున్నారు. పెండింగ్లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పినపాక పోస్టుమెట్రిక్ వసతిగృహ కార్మికులు పినపాక మండలం ఐలాపురం ఆశ్రమ పాఠశాల ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ నిరసనకు సీఐటీయు మద్దతుగా నిలిచింది. ఎంతోకాలంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పిల్లలు సైతం అర్ధాకలి తో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సమ్మె చేసినప్పుడు జీతాలు ఇస్తానని హామీ ఇచ్చారు తప్ప ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా పీవో స్పందించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి, మానస, ఉదయలక్ష్మి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించి, విధులకు హాజరయ్యేలా చూడాలి

- విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేని పరిస్థితి ఏర్పడితే అధికారులే బాధ్యత వహించాలి

- జిల్లా కలెక్టర్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల వినతిపత్రం



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో వర్కర్స్ పెండింగ్లో ఉన్న 18 నెలల కాలం వేతనాలు చెల్లించాలని కోరారు, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం పాల్వంచ నూతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలకు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్ యూ, పిడిఎస్ యూ విద్యార్థి సంఘాలు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం, పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృధ్వీ, జిల్లా అధ్యక్షురాలు కె.సంధ్య, పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు ఎ.సాంబ, పిడిఎస్ యూ జిల్లా కోశాధికారి జె.గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్‌చరణ్‌లు మాట్లాడారు. పరీక్షలు జరుగుతున్నందున గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో నివాసం ఉంటున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు వండే వారు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారనీ, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు వసతి గృహం వదిలి ఇండ్లకు వెళ్తున్నారని అన్నారు. వంట విద్యార్థులే చేయడం కారణంగా ఉడికి, ఉడకని అన్నం తిని అనారోగ్యానికి గురై పరీక్షలు కూడా రాయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందించి, తీవ్ర సమస్యగా పరిగణించి ప్రభుత్వానికి లేఖరాసి, తక్షణ పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. గత 6 నెలల కాలంగా ఫైనాన్స్ విభాగం అప్రూవల్ పొందని రూ. 30 కోట్ల చెక్కును ఆశగా చూపి, వర్కర్లు అధికారులు మోసం చేస్తున్నారన్నారు. తక్షణమే వర్కర్ల సమస్యలు పరిష్కరించి విధులకు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి సమస్య తలెత్తినా అధికారులే పూర్తి భాధ్యత వహించాలన్నారు. సమస్య తక్షణమే పరిష్కరించకపోతే అధికారులను అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## 19వ వార్డు లో పెండింగ్ పనులు పూర్తి చేయండి

- కౌన్సిలర్ పత్తి స్వప్న.



ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) - పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన సాధారణ సమావేశంలో 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న తన వార్డు అభివృద్ధి కోసం పెండింగ్లో ఉన్న పనులు రోడ్లు నిర్మాణం, స్ట్రీట్ లైట్ల సమస్య,విద్యుత్ పోల్స్, ఏర్పాటు తదితర సమస్యలను చైర్మన్ శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. పత్తి స్వప్న చెప్పిన సమస్యలపై ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ తోటమాల నవీన్ అతి త్వరలో పనులు చేపడతామని ఆమెకు హామీ ఇచ్చారు.

## మంత్రి పొంగులేటి కి పూర్ణకుంభంతో ఆహ్వానం పలికిన నూకల రంగారావు



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దమ్మపేట పర్యటన ముగించుకొని పాల్వంచ మీదుగా కొత్తగూడెం వెళుతున్న సందర్భంలో పాల్వంచ పట్టణ సరిహద్దు అయిన శ్రీనివాస కాలనీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భాణ సంచా, పూర్ణకుంభం, మేళతాళాలతో సుమారు 500 మంది పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు న్యాయవాది ఐత గంగాధర్, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, కొమ్మరాజు విజయ్, బిఎన్ చారి,ఖరీం పాషా, సాంబయ్య,ఇమ్మన్యూల్, ఆనంద్, బబ్లూ, వినయ్, మోహన్ , మైనారిటీ కాంగ్రెస్ నాయకులు ఖాజామియా, హుస్సేన్ నాయక్, లింగ్యా నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఓలపల్లి రాంబాబు, ఉదయ్, సత్తార్ మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రెడ్డి, బండి కాంతమ్మ, శికా మేరీ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన తొలిమెట్టు నోడల్ అధికారి, హెచ్ఎం



అశ్వారావుపేట రూరల్, (మేజర్‌న్యూస్)- అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని గంగారం ప్రాధమిక పాఠశాలను తొలిమెట్టు నోడల్ అధికారి పి ప్రసాదరావు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి హరితలు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో తొలిమెట్టు ద్వారా విద్యార్థులు సాధించిన సామర్థ్యాలను తరగతి వారీగా పరిశీలించారు. భాషా సామర్థ్యాలలో విద్యార్థులు ఆశించిన విధంగా ఉన్నారని గణిత ప్రక్రియలపై మరింత కృషి చేయాలని ఉపాధ్యాయురాలు లక్ష్మి చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకోసం బోధనాభ్యసనసామాగ్రిని కష్టపడి తయారుచేశారని విద్యార్థులకు ఆటల ద్వారా విద్యను బోధించడం ఆదర్శనీయమని అన్నారు. బోధనాభ్యసనసామాగ్రిని వినియోగించి విద్యార్థులు చేస్తున్న కృత్యాలను పరిశీలించారు. అనంతరం కిచెన్ గార్డెన్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్శనలో వీరివెంట సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఉన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

-నిమిషం నిబంధన అమలుతో సకాలంలో సెంటర్లకు చేరుకున్న విద్యార్థులు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం అలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమన్న నిబంధన కారణంగా విద్యార్థులు ఉరుకులు పరుగులు తీసి సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో ద్వితీయ సంవత్సరం 114 మందికి,108 మంది విద్యార్థులు హాజరై 6గురు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ కల్పన తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఖుర్షీద్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.



# పినపాక మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

- ఇచ్చిన హామీలో 6 గ్యారెంటీ పథకాలలో 4 పథకాలను అమలు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుపరుస్తుంది.
- అనంతరం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న పాయం.



పినపాక, సూర్య (మేజర్‌న్యూస్) - పినపాక మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం విస్తృత పర్యటన చేశారు. వచ్చిన రెండు నెలలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలలో 4 పథకాలు అమలు చేసిందని తెలిపారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందుకున్నారు. 100 రోజులలో మిగతా హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తామని తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని తన అభిమానాన్ని చాటుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలో గురువారం పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జానంపేట గ్రామంలో కుమ్మరి ముసలయ్య, సమ్మక్క దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు, నవ్య వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే గ్రామానికి చెందిన తాటి కృష్ణ, కౌసల్యలో దంపతుల కుమారుడు వంశీ, వెంకటరమణ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఇరువురి వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చినరాజుపేట గ్రామంలో ఊసం నరసింహస్వామి, సరిత దంపతుల కుమార్తె సహన ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన తనను సంప్రదించాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం





-పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు మున్సిపల్ సాధారణ సమావేశం గురువారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొన్నారు. ప్రశాంతంగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లందు పట్టణ అభివృద్ధికి మంత్రివర్యుల సహకారంతో అభివృద్దె ధ్యేయంగా ముందుకు పోదామని తెలిపారు. ఈ సమావేశంలో మొత్తం 8 ఎజెండా అంశాలకు గాను 8 అంశాలను కౌన్సిల్ ఆమోదించడం జరిగింది. సమావేశంలో శానిటేషన్ విషయంలోనూ, 100% మంచినీటి సరఫరా, చిల్డ్రన్స్ పార్క్ బహిరంగ వేళము, ప్రకారం వాడుకలోకి తేవటం, మొదలగు ముఖ్య అంశాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమ్మలపాటి వెంకటేశ్వరావు , వైస్ చైర్ పర్సన్ జానీ పాషా , వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పల్స్ పోలియో కార్యక్రమం పై అవగాహన సదస్సు



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలకు, మెడికల్ సిబ్బందికి,ఇతర వ్యాక్సినేటర్లకు పల్స్ పోలియోపై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ దుర్గా భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ ఎలా వేయాలి వ్యాక్సిన్ ఏ టెంపరేచర్లో పద్ధతి ప్రకారం ఉంచాలి,హౌస్ మార్కింగ్ ఎలా వేయాలి తదితర విషయాలను తెలియజేశారు. ఈ పోలియో కార్యక్రమం మార్చి మూడవ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం పల్స్ పోలియో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శృతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## సబ్ జైలును సందర్శించిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) - ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి గురువారం ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని సందర్భంగా జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జితో పాటు సబ్ జైల్ సూపరింటెండెంట్ ఎన్.చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగరాజు, సబ్జల్ సిబ్బంది శోభన్, శాంతి స్వరూప్ తోపాటు లీగల్ ఎయిడ్ న్యాయవాదులు కే.ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయ వార్షికోత్సవం..

- అమ్మవారికి మంగళసూత్రం వితరణ..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రంలోని శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ 18 వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మండపారాధన, వాస్తు పూజ, రుద్ర హెూమం నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకొని ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో శివపార్వతులకు శాంతి కళ్యాణ మహెూత్సవం వైభవంగా జరిపించారు. కళ్యాణ మహెూత్సవంలో కన్యాదాతలుగా సత్తుపల్లి పట్టణ వాస్తవ్యులు కంభంపాటి శ్రీనివాసరావు సౌజన్య దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి సుమారు లక్ష 11 వేల రూపాయల విలువగల బంగారు నాన్తాడు, మంగళసూత్రాలను వితరణ చేశారు. అనంతరం కన్యాదాతలు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ 7-2-2007 మాఘ పంచమి నాడు శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రతిష్టా కార్యక్రమం జరిగిందన్నారు, ప్రతిష్ట జరిగిన నాటి నుండి ఆలయం దినదినాభివృద్ధి జరుగుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రఖ్యాతిగాంచిందాన్నారు.

## పేదప్రజల సంక్షేమానికి కట్టుబడున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ,సూర్య(మేజర్‌న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రభ్యత్వం ఇటీవల రెండు గ్యారంటీలైన రూ 500లకు గ్యాస్ సిలిండర్ మహాలక్ష్మి పథకం, 200 యూనిట్ల ఉచిత కరెంటు గృహ జ్యోతి పథకాలను ప్రారంభించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సంబురాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఎన్నికల వాగ్దానాలలో భాగంగా చెప్పిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటిందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కట్టా సోమయ్య, పబోలు నాగేశ్వరరావు, తాళ్లూరి సత్యనారాయణ, ఉండేటి శాంతివర్ధన్, దారా చిరంజీవి, ధర్మసోత్ ఉపేందర్, చాంద్ పాషా, రాములు నాయక్, చెరుకుపల్లి సూర్యకిరణ్, దేవా, వజ్జల రాము, గండు భరత్, దేవా, దొంతోజు కామచారి, భట్టు వేణు, ప్రసాద్, బ్రహ్మాచారి, కీసర రామూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్..

**-అన్ని గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం..**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – మాట ఇస్తే తప్పడం గాని. మడమ వెనకకు తిప్పడం గానీ తెలియని ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కోర్టు పరిసర ప్రాంతంలోని పామాయిల్ తోటలో గురువారం రానున్న పార్లమెంటరీ ఎలక్షన్స్ కు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారి దగ్గర నుండి తీసుకొని భూమిలేని నిరుపేదలకు పంచే మహత్తరమైన కార్యక్రమాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఆడపడుచులు ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను త్వరలోనే నిర్మాణం చేపట్టిన ఉన్నామని అన్నారు. ఈ క్రమంలోనే అక్క చెల్లెళ్లకు త్వరలోనే ప్రతి నెల రూ 2500 లు వారి ఖాతాలో జమ అయ్యేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా వైద్యం ప్రతి పేదవాడికి అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు రూ 2 లక్షలు రుణమాఫీ త్వరలోనే చేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తేవడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ప్రజల సమస్యలను తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుండాలన్నారు. ఈ దిశలోనే ఇందిరమ్మ రాజ్యం తేవటం కోసం గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అనుకున్నది సాధించుకున్నామని త్వరలో జరగబోయే పార్లమెంటరీ ఎన్నికలలో అదే ఉత్సాహం చూపించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ఈ క్రమంలోనే నాయకుడు రాహుల్ గాంధీని ప్రధాని మంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, ఆలపాటి రామచంద్ర ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, సీనియర్ నాయకులు రావు గంగాధర్ రావు, అత్తులూరి వెంకట రామారావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ, శ్రీరాముల ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, మహిళా అధ్యక్షురాలు ఏసుమణి, ములకలపల్లి మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చామర్తి గోపి శాస్త్రి, యువనేత సాయిల నరసింహారావు,రొయ్యల కుమార్, తదితర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## చదువు సంపాదన కోసం కాదు...సంస్కారం నేర్పాలి

**– త్రివేణీ కృష్ణవేణి కాలేజీ చైర్మన్. కోటేశ్వరరావు**
**– విలువలతో కూడిన విద్య అవసరం ఎంతైనా ఉంది**
**– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబిర్ పాషా.**




కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – చదువు డబ్బు సంపాదించడానికి సాధనం కాదని, చదువు మనిషిని మానవతా విలువలు కలిగిన మనిషిగా మలిచే సాధనం కావాలని త్రివేణి కృష్ణవేణి ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యం.కోటేశ్వరరావు అన్నారు స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో జరిగిన వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విలువతో కూడిన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మరో ముఖ్య అతిథి సి.పి.ఐ పార్టీ సెక్రటరీ సాబీర్ పాషా మాట్లాడుతూ పేదరికం చదువుకు ఆటంకం కాదని, అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం, పేదరికాన్ని ఎదురించి ప్రపంచ మేధావులుగా నిలిచారని, వారిలా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రకృతి సహజమైన వాతావరణంలో, అందరికీ అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్య తో పాటు నైతిక విలువలకు ప్రాధాన్యత ఇస్తున్న మోడ్రన్ ఇఖ్రా యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, ఆడపిల్లల చదువు, దేశ సరిహద్దుల్లో సైనికుల సేవ మొదలగు వివిధ అంశాలపై విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు దస్తగిరి, జాన్ జోహార్, కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్, ఖలీల్ అహ్మద్, అబ్దుల్ సమద్, ప్రధాన ఉపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, ప్రసన్న, ప్రీతి, లతీఫా, శిరీషా, సల్మా, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ తొమ్మిదిన్నర యేళ్ళ పాలనలో రాష్ట్రం దివాలా...

**- దాచుకో... దోచుకో... అన్న విధానాన్ని పాటించిన బిఆర్ఎస్**
**- ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు సకల సౌకర్యాలు**
**- ఏడాదిలోపే నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం**
**- 70 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు కల్పించాం**
**- విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – తన ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించామని గొప్పలు చెప్పుకుంటూ యావత్ రాష్ట్ర ప్రజలను నమ్మించి అధికారంలో తొమ్మిదిన్నర యేళ్ళపాటు కొనసాగిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాల దోచుకుంటూ దివాలా.. తీయించిందని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. గురువారం కొత్తగూడెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో దాచుకో... దోచుకో.... అన్న విధానాన్ని ప్రతి శాఖలోను పాటించడంతో పాటు ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు వారి అన్యువాయలు అందినకాడికి అన్యాయాలకు పాల్పడ్డారని వ్యాఖ్యనించారు. ఈ తొమ్మిదిన్నర యేళ్ళ కాలంలో 7.50 లక్షల కోట్లు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, ఈ విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 3 అంశాలపై శ్వేత పత్రాన్ని ప్రకటించి అసెంబ్లీ సాక్షిగా వివరించడం జరిగిందన్నారు. దీనిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనీస ఇంగితజ్ఞానం కూడా లేకుండా జరిగిన విషయాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా నిర్మించామని ఊరురా.... చాటింపు వేయడమే కాకుండా ప్రజలను సైతం ఆ ప్రాజెక్టు వద్దకు తీసుకువెళ్లి చూపించి తాము ఘనత సాధించామంటూ చెప్పుకున్నారే తప్ప నిర్మాణంలో ఉన్న లోపాలను కనిపించకుండా చేశారన్నారు. ఎన్నికల సమయంలోనే మేడిగడ్డ బ్రిడ్జి కుంగిపోవడంతో పాటు ఫిల్లర్లు కూడా నిట్టనిలువున చీలిపోయి ఎప్పుడు కూలిపోతుందో అర్ధంకానీ పరిస్తితిలో ఉన్నప్పటికి దానిని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తుందని బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టును కూడా పరిశీలించేందుకు తీసుకువెళతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించడమే కాకుండా కోరినప్పటికి ఆ లోపాలను చూసేందుకు రాకుండా ముఖం చాటేశారని వ్యాఖ్యనించారు. హైద్రాబాద్‌కు సమీపంలోనే ఉన్న కాళేశ్వర ప్రాజెక్టును స్వయంగా చూడాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సూచించినప్పటికి తనకేమి పట్టనట్లు వ్యవహరించారని ఆరోపించారు. సదరు ప్రాజెక్టును చూసేందుకు నిరాకరించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తన ఆరోగ్యం బాగలేనప్పటికి 200 కి.మీ॥ దూరంలో ఉన్న నల్గొండలో జరిగిన పార్టీ బహిరంగసభకు ఎలా వెళ్లరంటూ సూటిగా ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలకు సదరు ప్రభుత్వంలోని మంత్రులు, సిఎం కుటుంబసభ్యులు అవినీతికి పాల్పడి నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా నాశనం చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు తప్పులు తడకలుగా ఉన్న టిఎస్‌పిఎస్‌సిని పకడ్బందీగా రూపొందించి నిజాయితీపరులైన అధికారులను ఆ కమిటీకి సభ్యులుగా నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70 రోజుల్లోనే 25 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఉద్యోగాల భర్తీ కోసం 11300 పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. ఏడాది కాలంలో 2 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చి హామీని తూచా తప్పకుండా పాటిస్తామని హామీనిచ్చారు. ఇకపోతే కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారెంటీల్లో ఇప్పటికే 4 గ్యారెంటీలను అమలు చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగ వెర్రులెత్తిన వారికి మల్లే రోడ్లపై చిందులు వేస్తున్నారని వ్యాఖ్యనించారు. ఇందిరమ్మ రాజ్యమంటే పేద ప్రజలకు మనోధైర్యమని ఈ క్రమంలోనే ఆడపడుచులకు గ్యాస్ సిలిండర్ రూ.500 లకు ఇచ్చేందుకు అమలు చేస్తున్నామని, అలాగే ప్రతి పేదవారి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్‌ను అందిస్తున్నామన్నామన్నారు. అలాగే రానున్న కొద్దికాలంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుతో పాటు అర్హులైన ప్రతిఒక్కరికి తెల్లరేషన్‌కార్డులు ఇప్పించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ అంటే భరోసా.... ఇందిరమ్మ రాజ్యం సాధించే లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. ఇచ్చిన హామీలన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడమే కాకుండా కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలించేందుకు తాము కోరిన విధంగా బిఆర్ఎస్ నాయకులు రాకుండా ఈ ప్రాజెక్టులో ఎలాంటి లోపాలు లేవంటూ నక్క వినయాలు పాటిస్తున్నారని ఆరోపించారు. ఏది ఏమైనా.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రతి గృహిణికి రూ.2500 లను అందించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

**-పాల్వంచ టౌన్ ఎస్ఐ రాము**
**– నారాయణ అకాడమిక్ ఫెయిర్ ప్రారంభోత్సవం**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక నెహ్రూనగర్ లోని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అకాడమిక్ ఫెయిర్ కార్యక్రమం గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అన్ని సబ్జెక్టులకు సంబందించిన ప్రాజెక్టులను స్వయంగా తయారు చేసి వాటి ఉపయోగాలు వివరించారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లితండ్రులతో పాఠశాల ప్రాంగణం కోలాహలంగా మారింది.నారాయణ పాఠశాల పాల్వంచశాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ టౌన్ ఎస్ఐ బాణాల రాము హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధి బాణాల రాము మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేయాలనీ, స్థానిక పాల్వంచ, నెహ్రూనగర్ లో నారాయణ విద్యార్థులు చేసిన అకాడమిక్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలిస్తూ, వారిని రకరకాల ప్రశ్నలను సంధించి వారిలోని ప్రతిభను రాబట్టి అభినందించారు.నారాయణ పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన ఆవిష్కరణలు తనని ఎంతో ఆకట్టుకున్నాయని అలాగే విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరుస్తున్నారని , విద్యార్థులు సాంకేతికంగా విజ్ఞానవంతులై భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ముందుకు వెళ్లాలని అలాగే పొల్యూషన్ ప్రాజెక్టును పరిశీలిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విధిగా చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని చెప్పారు. నారాయణ పాఠశాల పాల్వంచశాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ శాస్త్రవేత్తలుగా ఎదగాలంటే ప్రయోగాత్మక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఈ ప్రోగ్రాంలో భాగంగా నారాయణ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా నాసా ప్రాజెక్టు ద్వారా ఆసక్తి ఉన్న విద్యార్థులకు సైన్స్ టీచర్లతో ప్రత్యేక తరగతుల ద్వారా మెళకువలు నేర్పిస్తున్నామని ఈ 2024 సంవత్సరంలో నారాయణ పాల్వంచ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభతో జనని అనే ప్రాజెక్టును రూపొందించారని, వారిని అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచితశ్రీ , ఏఓ శ్రీనివాస్, ఈ టెక్నో ఏ డి రామకృష్ణ, ఏ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఉపాధ్యాయులు కళ్యాణి, జరీనా, శ్రీలత, శైలజ, ఉషారాణి స్వప్న, జాహ్నవి, కిరణ్మయి, పిఈటి పూర్ణిమ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల రిటైర్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న రజాక్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – ఏరియా పరిధిలోని జెవిఆర్ ఓసిలో రిటైర్‌మెంట్ పొందిన మాధవరెడ్డి, రమణారెడ్డి, పైడిలను ఐఎన్‌టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ సమక్షంలో ఘనంగా సత్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పదవి స్వీకరించిన తరువాత ఎండి.రజాక్ జేవిఆర్ ఓసి ఐఎన్‌టిసి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికి సత్కరించారు. రిటైర్డ్ కార్మికులకు ఐఎన్‌టియుసి బృందం రామారావు, చెన్నకేశవులు, కోటేశ్వరరావు, తిరుమల రావు, క్రాంతికుమార్. దావత్ శ్రీనివాస్, రఫీ, ఐవిరెడ్డి, కిషన్‌రావు, గోపి కుమార్‌స్వామి, నరసింహారావు, రాంబాబు, నాగేశ్వరావు, బాలకృష్ణ, బట్టి విక్రమార్క, నాగప్రకాష్, రవికుమార్, కార్యకర్తలు కలిసి సన్మానించారు. ఈ సన్మానానికి విచ్చేసిన ఐఎన్‌టియుసి కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేశారు.

## గ్రామాల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని మోరంపల్లిబంజర్, అంజనాపురం గ్రామ సమస్యలపై ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరులో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, పంట పొలాలకు వెళ్లే రహదారి నిర్మాణాలు, సీసీ రోడ్లను నిర్మించాలని పలు సమస్యలపై విన్నవించారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి మార్చి బడ్జెట్ అనంతరం నిధులు మంజూరు చేయించి గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోగ్య విషయంలో ఎల్వోసీ సర్టిఫికెట్, సీఎంఆర్ఎఫ్ నిధులు, సంబంధిత పత్రాలు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం, అంజనాపురం మాజీ ఉపసర్పంచ్లు కైపు లక్ష్మినారాయణరెడ్డి, భూక్యా ఆనంద్, కాంగ్రెస్ నాయకులు నెల్లేల బాబు, జక్కిరెడ్డి మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాకా రమేష్.



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల శ్రేయస్సు కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే జారే అభిమాన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాకా రమేష్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు తీపికబురును అందించిందన్నారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకులతో విసిగి చెందిన నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయా రావా అనే ఆవేదనలో ఉన్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటన పట్ల నిరుద్యోగులలో ధైర్యాన్ని నింపిందన్నారు. ఈ దిశలోనే నోటిఫికేషన్ ప్రకటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు నిరుద్యోగుల పక్షాన కాకా రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సివిల్ కోర్టు భవనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన సివిల్‌కోర్టు భవనాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టులో జరుగుతున్న ప్రారంభోత్సవ పనులను ఆయన పరిశీలించారు. ఈ నెల 2వ తేదీన ప్రారంభం కానున్న కోర్టుకు సంబంధించిన వివరాలను అడ్వకేట్ గొంది మురళీమోహన్ దంపతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గొంది మురళీమోహన్ సంధ్య దంపతులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్, యువ నాయకుడు ఎస్కే.పాషా, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో జరిగే మాస్‌లైన్ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి



**– కార్మికులతో ప్రదర్శన**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ మూడు విప్లవ పార్టీల విలీనమై, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఏర్పాటు సందర్భంగా మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరుగుతున్న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ కోరారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెం రైటర్ బస్తీలో కార్మికులతో ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో నేడు ఉన్న నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా సిద్ధాంతం రూపొందించుకొని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఏర్పడుతుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలని మహాసభలో రూపొందించుకొని వర్గ రాజ్య స్థాపన కోసం కృషి చేసే లక్ష్యంలో భాగంగా జరుగుతున్న ఖమ్మంలో జరిగే జాతీయ మహాసభలను కార్మికులు కర్షకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు యదలపల్లి ఆజాద్, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు), జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు,జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్, పార్టీ డివిజన్ నాయకులు బానోత్ ధర్మ, మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యం.రాజశేఖర్, కార్మికులు కరుణ, కృష్ణ, రాజేశ్వరి, నరసింహ, సంధ్య, భగవాన్, దేవి, విజయ, పోసం, భూషణం, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## తునికాకు టెండర్లను నిర్వహించాలి

**-సీపీఎం పార్టీ డిమాండ్.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజనులకు రెండో పంటగా జీవనోపాధి కల్పిస్తున్న తునికాకు సేకరణ కొరకు ప్రభుత్వం తక్షణమే టెండర్లు పూర్తిచేసి,మోడెం కొట్టించాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ డిమాండ్ చేశారు.గురువారం పట్టణంలోని స్థానిక ఏలూరి భవన్ లో జరిగిన సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జే రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆకు సేకరణ కూలీలకు 50 ఆకుల కట్టకు రూ 5 లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇతర పనులకు గత రేట్లపైన అదనంగా30శాతం పెంచాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న బోనస్ ను తక్షణమే చెల్లించాలని, ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు రూ 10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి,తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్,ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, సంధ్య, సుల్తానా పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణాలు దగ్ధం

పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని నాగారం గ్రామ పంచాయతీ లో బోజ్యా తండా లో షార్ట్ సర్క్యూట్ తో గృహోపకరణాలు దగ్ధం అయినా సంఘటన జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బోజ్యా తండాకు చెందిన ఆంగోత్ సూక్య మంగళవారం తన ఇంటిలో ల్యాప్ టాప్ కు ఛార్జింగ్ పెట్టి బయటకు వెళ్లాగా షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1.30 లక్షలు విలువైన వస్తువులు దగ్ధం అయినట్లు బాధితుడు తెలిపారు.పంచనామా చేసినట్లు ఆర్.ఐ హచ్య పేర్కొన్నారు.

## సెల్ ఫోన్ తనిఖీలో ఐఎన్‌టియుసి నాయకులు పాల్గొనడం సరైందికాదు

**– హస్పటల్ ఉద్యోగులపై కక్ష సాదింపుకు పాల్పడుతున్న నాయకులు**
**– తీవ్రంగా ఖండించిన బిఎంఎస్**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – సిబ్బంది వద్ద సెల్ ఫోన్ లేకపోయిన కూడా ఐఎన్‌టియుసి నాయకుడు కక్షతో వారికి అనుకూలంగా లేని కార్మికులను గుర్తించి సెల్ ఫోన్ వినియోగిస్తున్నారని పేర్లు నమోదు చేసి వేదిస్తున్నారని, సెల్ ఫోన్ వినియోగం గురించి తనఖీలో సేఫ్టీ ఆఫీసర్‌తో నాయకుడు పాల్గొన్నడం సరైంది కాదని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం–బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి టిఎస్.పవన్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావుతో పాటు ఐఎన్‌టియుసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం ఈ నెల 24న మెయిన్ హాస్పిటల్‌లో విదులు నిర్వహిస్తున్న కార్మికుల వద్ద సెల్ ఫోన్ వినియోగం గురించి తనిఖీ నిర్వహించారు. సింగరేణి వైద్యశాలలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు కల్పించడంలో వైఫల్యం చెందిన ఐఎన్‌టియుసి యూనియన్ సెల్ ఫోన్ తనఖీ



చేస్తూ కార్మికులను వేదించడాన్ని అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. సింగరేణి వైద్యశాలలో నైపుణ్యం కలిగిన స్పెషలిస్ట్ డాక్టర్లు లేరు. ప్రపంచం అంతా లాప్రోస్కోపిక్ సర్జరి చేస్తుంటే సింగరేణి ఇంకా ఓపెన్ సర్జరి చేస్తున్నారు. రిఫరల్ చేసిన హాస్పిటల్లో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదు. కొన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో సింగరేణి కార్మికులను చేర్చుకోవడం లేదు. ఔట్ పేషెంట్ (ఓపి) ట్రీట్మెంట్‌లో అనేక ఇబ్బందులకు గురిచేస్తునారు. మైన్ యాక్సిడెంట్ లో గాయపడిన కార్మికుల గాయాలు అనగా బొక్కలు అతుక్కోకపోయిన, నయం కాకముందే మైన్ అధికారుల ఒత్తిడితో ఫిట్ చేసిన కార్మికులు అండర్ గ్రౌండ్‌లో పనిచేయలేక ఇంటికే పరిమితం అవుతున్నారు. ఇలాంటి కార్మికుల దిక్కుతోచని పరిస్థితి ఉంటే, కార్మికుల సంక్షేమం, సమస్యలను గాలికి వదిలి హాస్పిటల్ పనిచేస్తున్న సిబ్బందిని సెల్ ఫోన్ వినియోగం పేరుతో వేదించడం శోచనీయమన్నారు. మెయిన్ హాస్పటల్ డ్యూటీలో సెల్ ఫోన్ ఉపయోగిస్తున్నారని పేర్కొన్న పేర్లలో ఒక్కరిపై చర్య తీసుకున్నా బిఆర్ఎస్ అన్ని ఏరియాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఇకమీదట యూనియన్ నాయకులతో కలిసి ఇలాంటి తనిఖీలు చేసినా, కార్మికులను ఇబ్బందులకు గురిచేసిన ఎస్‌సిఎంకెఎస్–బిఎంఎస్ సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామన్నారు.

## కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు విశిష్ట పురస్కారం




పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – స్థానిక కే ఎల్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సురేంద్ర కుమార్ "ఎక్సెలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్" పురస్కారం అందుకున్నారు. ఈ నెల 29న హైదరాబాద్ షేరేటోన్ హెూటల్‌లో ఔట్లుక్ మగజినె, ఎడ్ టెక్ సంయుక్తంగ నిర్వహించిన "ట్రాన్సఫార్మింగ్ ఎడ్యుకేషన్ విత్ టెక్నాలజీ" సదస్సులో "ఎక్సెలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్" పురస్కారంతో సురేంద్రకుమార్‌ని సత్కరించి అవార్డును ప్రదానం చేసారు. 25 సంవత్సరాలు సాంకేతిక విద్య రంగంలో భోధన పరిశోధన మరియు ఆవిష్కరణల కృషికి గుర్తింపుగాను ఈ పురస్కారం లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సురేంద్రకుమార్ తెలియచేసారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ విద్య సంస్థల ఛైర్పర్సన్ కె.నాగమణి అభినందనలు తెలియచేస్తూ కళాశాల ప్రిన్సిపాల్‌నకు ఇటువంటి విశిష్ట గౌరవం లభించడం హర్షణీయమని కొనియాడారు. ఈ సందర్భంగా కళావాల డైరెక్టర్లు, అధ్యాపక బృందం ప్రిన్సిపాల్‌ను అభినందించారు.



## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని చింతిర్యాల గ్రామంలో తెల్లం వీరభద్రం మనువడు శ్రేయన్ శ్రావ్ పుట్టినరోజు వేడుకలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత , ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని మండలం సమితిసింగారం గ్రామంలో వేల్పుల వినయ్ కుమార్ దశదిన కర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులార్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పిని సత్కరించిన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు చారుగుండ్ల



కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజ్‌ని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు చారుగుండ్ల శ్రీనివాస్‌రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్యవైశ్య మహాసభ కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు దారా నగేష్, ప్రధాన కార్యదర్శి జూలూరు ఆనంద్ , పళ్లపోతు సాయిబాబా, పల్లపోతు ప్రేమ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కమాండెంట్



కొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్‌న్యూస్)– లక్ష్మీదేవిపల్లి మండలంలోని 6వ బెటాలియన్ కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు, అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య, ఆర్. ఐ జి.వి రామారావు, జి .శ్యాం ప్రసాద్, ఆర్.ఎస్.ఐ జి .గోపి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం బెటాలియన్ కు కావలసిన రోడ్డు , పెట్రోల్ బంకు స్థలం, బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందిచుటకు డాక్టర్ నియామకం గురించి కలెక్టర్‌కి విన్న వించడం జరిగింది. కలెక్టర్ దీనికి సానుకూలంగా స్పందించడం జరిగింది.

## వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం



కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని రేగళ్ల గ్రామానికి చెందిన యదళ్ళ నాగేశ్వరరావు, సావిత్రి దంపతుల కుమారుడు సాగర్, సమ్మక్క వివాహ వేడుకలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మద్దులగూడెం గ్రామానికి చెందిన బీజ్జా కృష్ణ–నీలవతి దంపతుల కుమారుడు నవీన్ ,సౌజన్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీసీ రోటరీక్లబ్ ఆఫ్‌ఇన్ భద్ర సేవలు అభినందనీయం



ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – ఐటీసీ అనుబంధంగా నడుస్తున్న రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సేవలు అభినందనీయమని ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్‌శర్మ అన్నారు. గురువారం సారపాకలోని గాంధీనగర్ శ్రీసత్యసాయి పాఠశాల విద్యార్థులకు రూ.లక్షతో క్లబ్ నిర్వాహకులు యూనిఫామ్, వాటర్ గ్లాసులు అందించగా వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ అనుబంధ సంస్థగా రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ రోటరీక్లబ్ ఆఫ్ ఇన్ భద్ర అధ్యక్ష, కార్యదర్శులు జయంతికుమార్ దాస్, కేవీఎస్ గోవిందరావు, ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, శివరాం కృష్ణన్, నాగమల్లేశ్వరరావు, ప్రతాప్ సాయిరాం, శ్రీనివాసరావు, ఏసోబు, బసప్ప రమేష్, సత్యనారాయణ, సుధాకర్రెడ్డి, సభ్యులు నీలి మురళి, స్నేహ, భార్గవి, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని నెల్లిపాక బంజర గ్రామంలో స్వయంబు శ్రీదేవి సమేత శ్రీ అభినవ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి (20)వ (వింశతి) వార్షిక తిరుకళ్యాణ మహెూత్సవ వేడుకలొ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు

**-ఇందిరమ్మ రాజ్యంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చి తీరుతాం.**
**- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 75 రోజులు కాకముందే వాగ్దానాలు పూర్తి కావస్తున్నాయి.**
**- రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్ )- ఇల్లందు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో గురువారం మొహబ్బత్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సభలో రాష్ట్ర రెవెన్యూ గృహ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన టిఆర్ఎస్ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ మోసాలు చేస్తూ దందాలు నడిపాడన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆశించడంతో కనివిని ఎరగని రీతిలో ఎను మల రేవంత్ రెడ్డి నాయకత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టారని ఇందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియపరుస్తున్నానని పొంగులేటి పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్య గెలుస్తాడో లేదో అని గెలిస్తే మూడు లేక ఐదువేల మెజార్టీతో వస్తాడేమో అనుకున్న పరిస్థితుల్లో నా కంటే ఎక్కువగా అత్యధిక మెజార్టీ తీసుకొచ్చిన ఇల్లందు



నియోజకవర్గ ప్రజలకు మరొకసారి ధన్యవాదాలు అంటూ తెలిపారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ ప్రాంతంలో కుంగి పోతే చూడటానికి రమ్మంటే రాలేదు కానీ తుంటి నొప్పి సాకుగా చూపి రాలేనాని పేర్కొంటూ మనసుటి రోజే 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్గొండ సభకు వెళ్లారని పొంగులేటి అన్నారు. చంద్రశేఖర రావు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఎన్నికల సమయంలోనే మోసపు వాగ్దానాలను ప్రజలు గుర్తించి కనిపెట్టారని ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆడ పిల్లలకు ఇచ్చిన వాగ్దానం బస్సు ఫ్రీ రాష్ట్రంలో ఎక్కడికి నుంచి ఎక్కడికి వెళ్లినా ఉచిత ప్రయాణం అందించడంతో 17వేల కోట్ల మంది మహిళలు ప్రయాణం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఇచ్చిన వాగ్దానాలలో పేదవారికి



ఉచిత వైద్యం రూ 10 లక్షలు, అదేవిధంగా 25 వేల ఉద్యోగాలను, అదేవిధంగా రూ 500 లకే గ్యాస్ పథకాన్ని, 200 యూనిట్ల విద్యుత్తును అందించబోతున్నామని ఆయన తెలిపారు. పోడు భూముల సమస్యలను నివారించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాన్ని మాఫీ చేయబోతున్నాం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మాదిరిగానే రాష్ట్రంలో పేదలందరికీ అందించబోతున్నామని ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంత్రిగా నేనే ఉన్నాను కనుక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అందించిన తర్వాతనే మిగతా జిల్లాలకు అందిస్తాన ని పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకన్నకు 57 వేల పైచిలుకు మెజార్టీ ఇచ్చారని రానున్న మహ బాద్ పార్లమెంటు ఎన్నికలలో 75 వేల మెజార్టీతో లోకసభ సభ్యుడిని ఎన్నుకోవాలని, అందుకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లాగా కష్టపడాలని తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సభకు అధ్యక్షత వహించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యతోపాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ సభలో మాట్లాడారు. ఈ సభలో డాక్టర్ శంకర్ నాయక్ ఇల్లందు మండల ఎంపీపీ చీమల నాగరత్నమ్మ ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదల పల్లి అనసూయ, మల్లీ బాబు యాదవ్ జానీ మియా,ప్రముఖ కూరగాయల వ్యాపారిరాష్ట్ర పిసిసి సభ్యులు జానీ మియా,ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి బొల్లం సూర్యం,చి ల్లా శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, తుడుం దెబ్బ నాయకులు నరసింహారావు, కోరం సురేందర్ ఖమ్మం జిల్లా డి సి సి బి అధ్యక్షులు మొవ్వ విజయబాబు, కౌన్సిలర్ ప్రతి స్వప్న రంజిత్, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, తెలంగాణ పోరాట యోధుడు నవీన్ కౌన్సిలర్ లక్ష్మీ ఈశ్వర్ స్రవంతి గ్యాస్ అధినేతలక్ష్మి, కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ప్రముఖ నాయకులు దల్ సింగ్, మున్సిపల్ చైర్మన్ సతీమణి బేబీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

## కోడి శ్రీరాములు మరణం విప్లవ సాంస్కృతికోద్యమానికి తీరనిలోటు.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ) - రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు కోడి శ్రీరాములు మరణం విప్లవ సాంస్కృతికో తీరనిలోటని సిపిఐ (ఎం-ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండారి డేవిడ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాణిక్యారంలో నిర్వహించిన శ్రీరాములు సంతాప బహిరంగ సభలో ఆయన హాజరై ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తూ కోడి శ్రీరాములు పోడు భూముల ఉద్యమంలో,ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో,ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలలో, ఎన్నికలలో న్యూ డెమోక్రసీ గెలుపు కొరకు తన కళారూపాలతో కీలక పాత్ర పోషించడని అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ,ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కోడి శ్రీరాములు ఆశయాల సాధనకై పోరాడటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ముందుగా ఎల్లాపురం కోటన్న స్మారక స్థూపం నుంచి అరుదయ కళారూపాలతో వందలాది మంది ప్రజలు ప్రదర్శనగా మాణిక్యారం మెయిన్ బజార్ మీదుగా కోరి శ్రీరాములు స్మారక స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కోడి శ్రీరాములు జ్ఞాపకార్థం నిర్మించిన స్మారక స్థూపాన్ని సిపిఐ(ఎమ్-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ఆవిష్కరించగా, అరుణ పతాకాన్ని అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఎగురవేశారు. పూలమాలలేసి నివాళు లర్పించారు. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావుఅధ్యక్షతన జరిగిన ఈ సంతాప బహిరంగ సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,న్యూడెమోక్రసీ (చంద్రన్న వర్గం)జిల్లా నాయకులు యదల్లపల్లి సత్యం అరుణోదయ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎన్. దాసు,పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ, గుండాల ఎంపీపీ ముక్తి సత్యం, న్యూడెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, జిల్లా నాయకులు యాకన్న, సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ, ప్రజాసంఘాల భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల నాయకులు బండారి ఐలయ్య,నందగిరి వెంకటేశ్వర్లు,ఎం రాజేంద్రప్రసాద్, కొక్కుసారంగపాణి, ఎనగంటి చిరంజీవి బొగ్గారపు వెంకన్న, మల్లన్న, జ్యోతి,ఎట్టి నరసింహారావు,జోగ కాంతారావు,శ్రీకాంత్,



బి.కిషన్,ఉదయ్,కల్తీ వెంకటేశ్వర్లు,పూనం రంగన్న,బట్టు ప్రసాద్,వై.ప్రకాష్,వై. జానకి,కల్తి కోటమ్మ నరాటి వెంకన్న,ఈసం కృష్ణ,యాసారపు వెంకన్న, వి.మోతిలాల్, అంజన్న,మాంగ్యా, జోగ.కృష్ణ, మాలు, గొర్రెపాటి రమేష్,పి.మోహన్ రావు, వివి.రావు, శ్యామ్,ఇరుప రాజేష్,మస్తాన్, క్రాంతి, సర్పంచులు బానోతు సంతు, వాంకుడోత్ సరోజన,వాంకుడోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలు ఇచ్చిన నిరుపేదలకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలి

**- కౌన్సిలర్ వై.శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - పట్టాలు ఇచ్చిన నిరుపేదలకు తక్షణమే ఇంటి స్థలాలు కేటాయించాలని 23వ వార్డు కౌన్సిలర్ వై.శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ని కోరారు. గురువారం కొత్తగూడెం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల క్రితం కొత్తగూడెంలో 36 వార్డుల్లో 830 మంది పైచిలుకు నిరుపేదలకు పట్టాలు అందజేసి స్థలాలు నేటికీ చూపించలేదని తక్షణమే బండ రాళ్లు పాతి హద్దులు ఏర్పాటు చేసి స్థలాలు స్వాధీనం చేయాలని కోరారు. వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రానున్న తీవ్ర ఎండాకాలంలో కొత్తగూడెం మున్సిపాలిటీలో మంచినీటి సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వాటర్ ట్యాంకులను ముందుగానే అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి



వార్డుకి గతంలో మంజూరైన రూ.2 లక్షల నిధులను విడుదల చేసి బోర్లు, మినీవాటర్ స్కీమ్ మోటార్లు, పైపులైన్లు ఏర్పాటుకు తగినచర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల్లో ప్రజలను వృద్ధులను, పిల్లలను, గాయపరుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ ,దాడులు చేస్తున్న కోతులును, కుక్కలను తక్షణమే బోన్లు తెప్పించి పట్టించాలని కోరారు. 23 వ వార్డులో మంజూరైన కరెంటు పోల్స్ ను తక్షణమే నిర్మించాలని, వార్డులో శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ప్రమాద భరితంగా ఉన్న కరెంటు పోల్స్‌ను తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్పందించి తక్షణమేసమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 2 వ తేదీన జ్యుడీషియల్ కోర్టు ప్రారంభం..

**- బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎంవి.రాజేంద్రప్రసాద్..**




దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) - మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును మార్చి 2వ తేదీన జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ ప్రారంభిస్తారని సత్తుపల్లి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎంవి.రాజేంద్రప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు ప్రారంభోత్సవంలో హైకోర్టు జడ్జిలు జస్టిస్ భీమపాక నగేష్, శరత్ పాల్గొంటారని తెలిపారు. జిల్లా ప్రధాన జడ్జి వసంత్ పటేల్ పర్యవేక్షణలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ దిశలోనే న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, పాల్గొననున్నారని అంతేకాకుండా కోర్టు ప్రారంభోత్సవ ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు..

# ఉచిత వైద్య శిబిరానికి విశిష్ట స్పందన



**ఖమ్మం సూర్య ప్రతినిధి..** ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘం భవనంలో ఐఎన్టియుసి డిస్టిక్ సెక్రెటరీ గజ్జి సూర్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిఎస్సి హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యానికి దృష్టిలో పెట్టుకుని రిజిస్టర్డు చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులందరికీ సంపూర్ణ ఆరోగ్య సంక్షేమం కల్పిస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు . కావున ప్రతి ఒక్క కార్మికులు ఉపయోగించుకోవాలని కోరారు . ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఊపిరితిత్తుల , గుండె పనితీరు మరియు వ్యాధిని ముందుగానే కనిపెట్టవచ్చు అని అన్నారు . ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించారు . షుగర్ , థైరాయిడ్ , విటమిన్ డి , ఊపిరి తిత్తులు , కిడ్నీ , లివర్ , గుండె , బ్లడ్ గ్రూపింగ్ , క్యాన్సర్ , ఎలర్జీ వీటితోపాటు 54 రకాల పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సాయి కిరణ్ తెలిపారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి అమాలి సంఘం పట్టణ అధ్యక్షులు కలవెల్లి వీరభద్రం , ఎల్లయ్య , గురవయ్య , బాబు , నాగేశ్వ రావు , రాంప్రసాద్ , క్యాంపు కోటేటర్ అశోక్ కుమార్ , గోపి , పద్మ , ప్రసన్న , సీమ , శ్రీలత , రిజ్వాన , లావణ్య , మాధవి , ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు .



## మాజీ సర్పంచ్ సూరంపల్లి పై అత్యాయత్నం..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొణిజర్ల తాజా మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన మండల కేంద్రం కొణిజర్లలోని సూరంపల్లి స్వగృహంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామాల్లోని మల్లుపల్లి వెళ్ళే రోడ్డులో ఉన్న తన ఇంట్లో నిద్రిస్తున్నాడు. కాలకృత్యాల (మూత్ర విసర్జనకై)కోసం తన ఇంటి అవరణలోవున్న బాత్ రూమ్ కి వెళ్లి వస్తున్న క్రమలో అర్ధరాత్రి సమయంలో ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించి ఇంటి ఆవరణలో కాపు కాసి రామారావుపై ఒక్కసారిగా దాడి చేశారు. దీంతో రామారావుకు ఆగంతకులకు మధ్య కొంతసేపు పెనుగులాట జరిగింది. ఈ పెనుగులాటలో ఒక అగంతకుడు ధరించిన టీ షర్టును రామారావు లాక్కున్నాడు.అగంతకులు తమ వెంట తీసుకు వచ్చిన కత్తితో రామారావుపై మూడుసార్లు పొట్ట భాగంలో గాయపరిచారు.దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో క్షతగాత్రున్ని స్థానికులు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు.పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యం తెలిపారు..ఈ ఘటనపై పలు రాజకీయ పార్టీ నాయకులు తీవరంగా ఖండించారు.

## గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయోధ్యకు ప్రయాణం



### చిమ్మపుడి గ్రామం నుండి దర్శనమునకు వెళ్లిన భక్తులు

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 29 రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామము నుండి 50 మంది భక్తులు గ్రామ ఉపసర్పంచ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయోధ్యకు ప్రయాణం వారి ప్రయాణం క్షేమంగా చేరుకుని అయోధ్య రామయ్యను దర్శించుకుని ఆ రామయ్య ఆశీస్సులతో తిరిగి క్షేమంగా ఆశీస్సులతో చేరుకోవాలని మనసారా కోరుకుంటూ భక్తులు ఆశాభావం వ్యక్తం చేశారు




## కొనిజర్ల మాజీ సర్పంచ్ రామారావును పరామర్శించిన మంత్రి పొంగులేట

గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి గాయపరిచిన కొనిజర్ల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు సూరంపల్లి రామారావును కిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం సీపీ కి ఆదేశాలు



## జర్నలిస్టుల ప్రమాణాలు పెంచుతా : శ్రీనివా రెడ్డి

జర్నలిస్టుల సమస్యలపై మార్చి 5న సీఎం రేవంత్ మీటింగ్ నిర్వహించనున్నారని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పదవీ బాధ్యత స్వీకరించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 'హైదరాబాద్ కు 4 వైపులా జర్నలిస్టులకు ఇండ్ల జాగాలు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు. జవహర్ లాల్ సొసైటీ కేస్ క్లియర్ అయిన గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఆ విషయం అల్లం నారాయణ కూడా ఒప్పుకున్నారని తెల్చి చెప్పారు. హెల్త్ కార్డ్ లు పని చేసేలా సీఎంతో మాట్లాడుతున్నారు. - అవాస్తవాలు మాట్లాడితే ఎవరు ఒప్పుకోరు. సోషల్ మీడియా పెద్ద ప్రమాదకరంగా మారింది.



జర్నలిస్టుల ప్రమాణాలు పెంచుతా' అని శ్రీనివా రెడ్డి తెలిపారు.

## తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం



**హైదరాబాద్, :::** దేశంలో అత్యంత శక్తివతమైన వ్యక్తుల జాబితా లో ఎనుముల రేవంత్ రెడ్డి పేరు వచ్చింది. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలో 100 మంది అత్యంత శక్తివంతులైన భారతీయుల జాబితా విడుదల చేసిన ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియన్ ఎక్స్ ప్రెస్. జాబితాలో కేంద్ర మంత్రులు,ముఖ్యమంత్రులు, న్యాయమూర్తులు, సినీ కళాకారులు, క్రీడాకారులు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

## ఎండ తీవ్రతకు అస్వస్థత

**నేలకొండపల్లి :** మండలం లోని ఎండ తీవ్రత కు ఓ వ్యక్తి అస్వస్థతకు గురైయ్యారు.స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి కి చెందిన నాగేశ్వరరావు (45) అనే వ్యక్తి గురువారం చేపల వేటకు వెళ్లారు. చెరువుమాధారంలో చేపల వేట కు వెళ్లి చెరువు వద్ద ఎండలో నిరీక్షించారు. దీంతో ఎండతీవ్రత ఎక్కువ కావటంతో ఒక్కసారిగా అస్వస్థతకు గురై స్పృహ తప్పిపడ్డాడు.స్థానికులు గమనించి నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం తరలించారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల అభివృద్ధి పనుల ప్రారంభం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 29) సింగరేణి మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ)లు తెలిపారు. భాగ్యనగరతండాలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన అప్పాయిగూడెం రైతు వేదికలో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్ పంపిణీ, విశ్వనాధపల్లిలో సీసీ రోడ్ల పనులను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారని వారు తెలిపారు.

# మార్చి నాల్గున సిపిఐ సమావేశం

## హాజరు కానున్న నారాయణ, కూనంనేని

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** ఖమ్మం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం పార్లమెంటరీ స్థాయి సమావేశం మార్చి నాలుగున ఖమ్మం ఎంబి గార్డెన్స్లో జరగనుందని సిపిఐ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా నేడొక సంయుక్త ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం పార్లమెంటు స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరావు జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, మహ్మద్ మౌలానా, దండి సురేష్ తదితరులు పాల్గొననున్నారని ప్రసాద్, పాషా తెలియజేశారు.

# కూసుమంచి రైతు వేదికలో సమీక్ష సమావేశం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచి రైతు వేదికలో గురువారం ఏఈఓల సమీక్ష సమావేశాన్ని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఎం కిసాన్ పథకంలో ఈకేవై సీ,ఎన్పీసీఐ నమోదు కానీ రైతులను గుర్తించి త్వరతిగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రతీ మంగళ వారం, శుక్రవారం రైతు వేదికలలో ఏఈవో లు రైతులకు శిక్షణ కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. కూసుమంచి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ఏర్పాటు చేశామని,త్వరలో వీ సీ యూనిట్ ను ప్రారంబిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, వివిధ గ్రామాల ఏ ఈవోలు,రవితేజ, వంశీకృష్ణ, సౌమ్య, పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ పెద్ద బీరువా వితరణ



ఖమ్మం ఫిబ్రవరి 29 : నిరుపేద యువతి వివాహానికి అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్ద బీరువాను వితరణ చేశారు. ఖమ్మం నగరం లో నివసించే నిరుపేద యువతి వివాహానికి నగదు రూపేణా లేదా ఏదైనా వస్తువు రూపేణా సహకరించాల్సిందిగా ఈ ఫౌండేషన్ చైర్మన్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ కు యువతి కు సంబంధించిన వారి విజ్ఞప్తి మేరకు బీరువాను వితరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద వర్గాల అభివృద్ధి , సంక్షేమం పట్ల చిత్తశుద్ధి గల దాతలు ఎవరైనా ఉంటే ఇలాంటి కార్యక్రమాలకు చేయూతనివ్వాలని కోరారు. తమ ఫౌండేషన్ రంజాన్ మాసంలోనే కాకుండా ఇతర సమయాలలో కూడా ఇటువంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు.

# సంప్రదాయ పార్టీల ద్వంద వైఖరి...

**ఓటు బ్యాంకు గానే ముస్లిం మైనార్టీ వర్గాలు...**

**స్థానిక సంస్థలలో, చట్టసభలలో శూన్యం అవుతున్న ప్రాతినిధ్యం**

**తెలంగాణలో సైతం ముస్లింలలో పెరుగుతున్న అభద్రతాభావం**

**ప్రముఖ విద్యావేత , న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్.**



పైకి లౌకికవాదం నినాదం చేస్తూ , అందుకు విరుద్ధంగా సంప్రదాయ పార్టీలు అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరి కారణం తోపాటు ఇంకా ఓటు బ్యాంకుగానే ముస్లిం మైనార్టీ వర్గాలను ఉపయోగించుకుంటూ వస్తున్న విధానాల కారణంగా తలెత్తుతున్న అనేక సమస్యలు... తెలంగాణలో సైతం ముస్లిం మైనార్టీలలో అభద్రత భావాన్ని పెంచి పోషిస్తున్నాయని ప్రముఖ విద్యావేత్త న్యాయనిపుణులు మహమ్మద్ అసద్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఆయన తన అభిప్రాయాలను కుండబద్దలు కొట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా మహమ్మద్ అసద్ ప్రముఖ విద్యావేత్తగా , న్యాయ నిపుణులు గా మాత్రమే కాకుండా ముస్లిం మైనార్టీ సమస్యల సాధనకు ముస్లిం హక్కుల పోరాట సమితి ( ఎం. హెచ్. పీ. ఎస్. )వ్యవస్థాపక అధ్యక్షులుగా అందరికీ సుపరిచితుడే. గత పది ఏళ్లుగా తెలంగాణలో తన పాలన సాగించిన నాటి టిఆర్ఎస్, నేటి బి ఆర్ ఎస్ లౌకికవాదం పేటెంట్ హక్కులు తనవే అన్న నినాదంతో ... ముస్లిం మైనార్టీల పట్ల సవతి తల్లి ప్రేమనే ప్రదర్శించింది అని విమర్శలు , ఆరోపణలు బలంగానే ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే ఆ పార్టీ శైలి కొనసాగింది. జి హెచ్ ఎం సి ఎన్నికలలో ఎంఐఎం అభ్యర్థికి మేయర్ పీఠం అప్పగించిన టిఆర్ఎస్ , రెండో దశ లో ఉపమేయర్ ముస్లిం మైనార్టీ కి ఇచ్చింది. ఇదే సమయంలో ఉప ముఖ్యమంత్రి , రెండవ దఫలో హెూం శాఖను అప్పగించిన ఆ మైనార్టీ ను ఎలాంటి అధికారాలు లేని ఉత్సవ విగ్రహం లాగా మార్చి పడేసింది. ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ అంశాన్ని అటక ఎక్కించి , ముస్లిం మైనార్టీలకూ , సామాన్య ప్రజల వ్యతిరేక కార్యక్రమాలకు , మిత్ర పార్టీలు సైతం బి జె పీ విధానాలను నిరసిస్తున్న సమయంలో కూడా టిఆర్ఎస్ సమర్ధింపు దంద్వ విధానాలకు మంచి ఉదాహరణ. అలాగే తాను ఇస్తానన్న 12% రిజర్వేషన్ అనుగుణంగా కూడా ముస్లింలకు సీట్ల కేటాయింపు చేయలేదు పైగా ప్రతి ఎమ్మెల్సీ, ప్రతి రాజ్యసభ, ఎంపీల విషయంలో కూడా ఇతర స్థానిక సంస్థలు ,వివిధ కార్పొరేషన్లలో సైతం ముస్లింల ప్రాతినిధ్యం పట్ల ఎలాంటి వైఖరి అవలంబించారు అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ విజయంలో తెలంగాణలోని ముస్లిం ప్రజానీకం కీలక పాత్రను పోషించారు. కాంగ్రెస్ పార్టీ కూడా తమ డిక్లరేషన్ లేదా లైన్ ప్రకారం కూడా ముస్లిం మైనార్టీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించలేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి ఏ ఒక్క మైనార్టీ కూడా అసెంబ్లీలో అడుగుపెట్టని సమయం, సందర్భం ఇదే కావటం విశేషం . ఇప్పటివరకు తెలంగాణ అసెంబ్లీలో ఒక మైనార్టీ మంత్రి కూడా లేకపోవడం శోచనీయం. ప్రభుత్వ పదవుల పార్శ్వం ఒకవైపు , పార్టీలలో సముచిత గౌరవం మరోవైపు , ఐ ఎ ఎస్ ,ఐ పి ఎస్ ,ఆర్డిఓ ,తాసిల్దార్ ,సిఐ వంటి పోస్టులలో తెలంగాణలో ముస్లింల ప్రాతినిధ్యం ఏ విధంగా ఉందో కూడా అందరికీ తెలిసిందే. రాజకీయంగా, సామాజికంగా మనుగడలో లేని ఏ జాతీ అయిన అది క్రమేణ కనుమరుగు కావడం చరిత్ర చెప్పే ఓ పాఠం. కచ్చితంగా ఇది మైనార్టీ వ్యతిరేక ప్రణాళికలో భాగమని , సంప్రదాయ పార్టీలు అనుసరిస్తున్న వైఖరి స్పష్టం చేస్తోంది. మైనార్టీలకు కేటాయించే శాఖలలో కూడా మైనార్టీ కాకుండా ఇతరులకు స్థానం కల్పించడం మంచి తార్కాణం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి... తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖలో మైనార్టీ యేతర వ్యక్తి అధికారిగా కొనసాగుతుండటం ... మైనార్టీల సమస్యలు తెలియక పోవడం చేత మైనార్టీ వ్యతిరేక విధానాలను అవలంబించడం జరుగుతోందని పలువురు మైనార్టీలు వాపోతున్నారు. ఇలాంటి చెప్పుకుంటే .. సమయం సరిపోదు. ముస్లిం మైనార్టీల అండదండలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అలాంటి అండ దండలు కోల్పోయినందుకే టి

బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందిందనే విషయాన్ని గమనించి, ఇప్పటికైనా ముస్లింల అభివృద్ధి, సంక్షేమం ..రాజకీయ, సామాజిక రంగాలలో వారి జనాభా దామాషను అనుసరించి ప్రాతినిధ్యం వంటి అంశాలలో సామాజిక న్యాయం పాటించాల్సిన అవసరాన్ని, అవశ్యకతను మర్చిపోవద్దని నా హితవు... అంటూ మహమ్మద్ అసద్ ముగించారు.

# రామారావు పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్.

**దుండగులను వెంటనే శిక్షించాలి**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ప్రజాసేవే పరమావధిగ పనిచేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు చేస్తున్న దాడిని మానుకోవాలని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రామారావు రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం అని మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రామారావు పై హత్య ప్రయత్నం, కత్తులతో విచక్షణ రహితంగా గాయపరచి దాడి చేసిన దుండగులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత భూక్యా సురేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఈ ఘటన జరగడం మూడోసారి అని అన్నారు, ఎవరో దుండగులు కాంగ్రెస్ నేతను గాయపరచడం చాలా బాధాకరమని మండిపడ్డారు. ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్లను కఠినంగా శిక్షించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు ని ఆయన పరామర్శించారు, దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల కాంగ్రెస్ నేత రామారావు గౌరవ ప్రతిష్టలకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.